జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
బుధవారం 11 మార్చి 2026 పేజీలు : 14




2 లో..



## భక్తిశ్రద్ధలతో శీతలమాత బొడ్రాయి 8వ వార్షికోత్సవం

### అన్ని వర్గాల సంక్షేమానికై
# ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక

గ్రామ వార్డు సభ్యులు, కౌన్సిలర్లు సమావేశాలు ఏర్పాటు చేసుకొని పారిశుద్ధ్య సమస్యలు, ఇతర సమస్యలపై సమీక్షించుకోవాలి

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్,
నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం



**నల్గొండ మార్చి 10(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

అన్ని వర్గాల సంక్షేమానికై రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణను అమలు చేస్తున్నదని జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్ తెలిపారు. మంగళవారం ఆయన నల్గొండ జిల్లా, నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలోని నారాయణరెడ్డి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన నకిరేకల్ నియోజకవర్గస్థాయి ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక సన్నాహక కార్యక్రమం లో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని అందరూ భాగస్వాములు అయ్యేలా ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందన్నారు. మొదటి 15 రోజులు అన్ని గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో పారిశుద్ధ నిర్వహణ చేపట్టాలని, అదేవిధంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ఫైళ్ల పరిష్కరణ

...మిగతా 2లో

## అమరారపు శ్రీనివాస్‌ను పరామర్శించిన ఏఐసీసీ సభ్యులు సర్వోత్తమ్ రెడ్డి

**కోదాడ టౌన్, మార్చి10 (ప్రజా జ్యోతి):**

ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై కోదాడలోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు అమరారపు శ్రీనివాస్‌ను ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి పరామర్శించారు. మంగళవారం శ్రీనివాస్ నివాసానికి వెళ్లిన ఆయన, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకుని



తిరిగి పార్టీ కార్యకలాపాల్లో పాల్గొనాలని ఆకాంక్షించారు. ఆయనతో పాటు జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎలిమినేటి అభిరామ్, పలువురు నాయకులు శ్రీనివాస్‌కు ధైర్యం చెప్పారు. మొదటిసారి తన ఇంటికి వచ్చిన సందర్భంగా సర్వోత్తమ్ రెడ్డిని శ్రీనివాస్ శాలువా పూల బొకే తో సన్మానించారు.

### మహిళల ఆర్థిక అభివృద్ధికి
# ప్రభుత్వం కృషి

మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి
జిల్లా ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్
మహిళా కమిటీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం

8 లో..



6 లో..



## ఈనెల 12 న జరిగే శిక్షణ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక లో భాగంగా నూతనంగా ఎన్నికైన సర్పంచులు, మున్సిపల్ చైర్మన్లు, మున్సిపల్ కౌన్సిలర్లకు ఈనెల 12 న నల్గొండ జిల్లా కేంద్రంలో ఇవ్వనున్న ఒకరోజు శిక్షణ కార్యక్రమానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు.

# భక్తిశ్రద్ధలతో శీతలమాత బొడ్రాయి 8వ వార్షికోత్సవం





**కోదాడ టౌన్, మార్చి10 (ప్రజా జ్యోతి):**

కోదాడ పట్టణంలో నాభిశిలా శీతలమాత (బొడ్రాయి) 8వ వార్షికోత్సవ వేడుకలను మంగళవారం కమిటీ సభ్యులు అత్యంత వైభవంగా నిర్వహించారు. వార్షికోత్సవం సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, జలాభిషేకాలు జరిపారు. పట్టణంలోని వివిధ వార్డుల నుంచి ప్రజా ప్రతినిధులు, మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. తెల్లవారుజాము నుంచే మహిళలు, భక్తులు అమ్మవారిని దర్శించుకుని జలాభిషేకాలు జరిపి ముడుపులు, కానుకలు, మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బొడ్రాయి పున ప్రతిష్ట కమిటీ, రైతు కమిటీ, ముత్యాలమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# కేంద్రం నుంచి వచ్చే నిధులు దయ కాదు.. తెలంగాణ హక్కు: పొన్నం

**హైదరాబాద్:**

రాష్ట్రానికి ఇచ్చిన హామీల అమలులో కేంద్రం నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అన్నారు. కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండిసంజయ్ కు పొన్నం బహిరంగ సభ లేఖ రాశారు. కేంద్రం నుంచి వచ్చే నిధులు దయ కాదు.. తెలంగాణ హక్కు అని తెలియజేశారు. పనులు చెల్లిస్తున్నప్పుడు ప్రజల అభివృద్ధికి ఎందుకు చర్యలు చేపట్టలేదు? అని పొన్నం ప్రశ్నించారు. తెలంగాణ ప్రజల న్యాయమైన డిమాండ్లు విస్మరించడం తగదు అని సూచించారు. పెండింగ్ ప్రాజెక్టులపై బండి సంజయ్, కిషన్ రెడ్డి బడ్జెట్ సమావేశాల్లో చర్చించాలని, కేంద్ర ప్రయోజిత పథకాల్లో కేంద్ర వాటా 90 శాతం ఉండే విధంగా పునరుద్ధరించాలని పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

# అన్ని వర్గాల సంక్షేమానికై ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక

## గ్రామ వార్డు సభ్యులు, కౌన్సిలర్లు సమావేశాలు ఏర్పాటు చేసుకొని పారిశుద్ధ్య సమస్యలు, ఇతర సమస్యలపై సమీక్షించుకోవాలి

## జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్,నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం

(మొదటి పేజీ తరువాయి)

కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. సమస్యలు లేని మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఇందుకు గ్రామ వార్డు సభ్యులు, కౌన్సిలర్లు సమావేశాలు ఏర్పాటు చేసుకొని పారిశుద్ధ్య సమస్యలు, ఇతర సమస్యలపై సమీక్షించుకోవాలన్నారు. వివిధ ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారుల జాబితాను చదివి వినిపించాలని, ఇందుకు ఎంపీడీవోలు, తహసిల్దారులు ముందుగానే నివేదిక సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఉగాది సందర్భంగా సామూహిక గృహప్రవేశాలు చేసేందుకు ఎక్కడైనా చివరి దశలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను వేగవంతం చేసి పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామాలలోని డంపింగ్ యార్డులు, పార్కులను వినియోగంలోకి తీసుకురావాలని అన్నారు. పాఠశాలలు, హాస్టళ్లు, ఇతర సంస్థలలో ఎలాంటి ఫుడ్ పాయిజన్ కాకుండా చూసుకోవాలని కలెక్టర్ చెప్పారు. నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత రెండేళ్లలో ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత



సమర్థంగా చేరవేయడానికి 99 రోజుల "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని కోరారు. పేదల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు సన్నబియ్యం, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వంటి పలు సంక్షేమ పథకాలను అందిస్తున్నదని తెలిపారు. 99 రోజుల కార్యక్రమంలో ప్రతి శాఖకు ప్రత్యేకంగా రోజులు కేటాయించి ప్రజా సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం సాధించాలన్నదే ముఖ్యమంత్రి లక్ష్యమని, సంకల్పంతో పని చేస్తే ప్రతి కార్యక్రమం విజయవంతమవుతుందని, అధికారులు మరియు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని సూచించారు.

నకిరేకల్ నియోజకవర్గంలో గంజాయి సమస్య ఎక్కువగా ఉండేదని, ఇప్పటికే చాలా వరకు కట్టడి చేశామని యువత తప్పుదారిలో పడకుండా అందరూ కలిసి చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజలకు ఎదురయ్యే ప్రతి సమస్యను పరిష్కరించేందుకు కట్టుబడి ఉన్నామని అన్నారు. నకిరేకల్ పట్టణంలో 100 పడకల ఆసుపత్రిని త్వరలో ప్రారంభించనున్నామని వెల్లడించారు. జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజాపాలన– ప్రగతి ప్రణాళికలో భాగంగా "సురక్షితంగా చేరుకోండి" యువత డ్రగ్స్ బారిన పడకుండా పోలీస్ శాఖ తరపున కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. రోడ్డు ప్రమాదాలలో ప్రతినిత్యం అనేక మంది మరణిస్తున్నారని, 2024లో జిల్లాలో 400 రోడ్డు



ప్రమాదాలు జరిగితే 2025లో దానిని 360కు తగ్గించామని, ఇందులో 50 శాతం 2 వీలర్ పై వెళ్తున్న వారే చనిపోయారని, అది 90% హెల్మెట్ లేనందువల్లే చనిపోయారన్నారు. హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, మన రక్షణమన బాధ్యత అని అన్నారు. నల్గొండ జిల్లాలో 2023లో 59 బ్లాక్ స్పాట్స్ గుర్తించగా 2025 నాటికివాటిని 31 తగ్గించామని, ప్రజాపాలన– ప్రగతి ప్రణాళికలో భాగంగా వెంటనే గ్రామ స్థాయిలో రహదారి భద్రత కమిటీలను ఏర్పాటు చేసుకొని ప్రమాదాలు జరిగేందుకు ఆస్కారం ఉన్న రహదారులు, రోడ్డు ప్రమాదాల విషయాలపై చర్చించాలన్నారు. గంజాయి నివారించడంలో పూర్తి సహకారం అందించాలని, గంజాయి, మత్తు పదార్థాలకు సంబంధించి ఏదైనా సమాచారం తెలిస్తే తక్షణమే 8712670266 నంబర్ కి ఫోన్ చేసి తెలియజేయాలని, గత సంవత్సరం జిల్లాలో 53 గంజాయి కేసులు నమోదు చేశామని తెలిపారు. స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్, నల్గొండ ఆర్ డి ఓ అశోక్ రెడ్డి, కార్యక్రమం ఉద్దేశాన్ని వివరించగా, అంతకు ముందు వైద్య ఆరోగ్య, వ్యవసాయం, గ్రామీణభివృద్ధి, మెప్మా, హౌసింగ్, మున్సిపల్, పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులు ప్రజాపాలన– ప్రగతి ప్రణాళికలో చేపట్టనున్న కార్యక్రమాలు, ప్రజలకు కల్పించే లబ్ధి అవగాహనపై వివరించారు. ఈ సమావేశానికి నకిరికల్, చిట్యాల మున్సిపల్ చైర్మన్లు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, కౌన్సిలర్లు, సర్పంచులు, వార్డు సభ్యులు, ఎంపీడీవోలు, తహసిల్దారులు, హాజరయ్యారు.



# పశువులకు ఉచిత గాలికుంటు టీకాల కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**మునగాల మార్చి 10 ( ప్రజా జ్యోతి ):**

మునగాల మండలంలోని రేపాల గ్రామ పశువైద్యశాల పరిధిలో ఉన్న గ్రామాలలో పశువులకు ఉచితంగా గాలికుంటు నివారణ టీకాలు వేయడం జరుగుతుందని పశు వైద్యాధికారి డాక్టర్ బి. మమతా తెలిపారు. ఈ టీకాల కార్యక్రమాన్ని మంగళవారం రేపాల గ్రామ సర్పంచ్ మొగిలిచర్ల సత్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ పశువులను ఈ టీకాల కార్యక్రమానికి తీసుకువచ్చి వ్యాధుల నుంచి రక్షించుకోవాలని సూచించారు. పశువుల్లో గాలికుంటు వ్యాధి వ్యాప్తి చెందకుండా ముందస్తుగా టీకాలు వేయించడం ఎంతో ముఖ్యమని, ప్రభుత్వం అందిస్తున్న ఈ ఉచిత సేవలను ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ బి. మమతా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్ఎస్ఏపీ ప్రమీల, గోపాలమిత్ర శ్రీను, స్థానిక రైతులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య పనులపై ప్రశంసలు -- గ్రామ సమస్యలపై సర్పంచ్‌తో చర్చ





**మునగాల, మార్చి 10 ( ప్రజా జ్యోతి ):**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగాజిల్లా స్థాయి పంచాయతీ (డీఎల్పీఓ)పార్థసారథి మునగాల గ్రామపంచాయతీని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో జరుగుతున్న పారిశుద్ధ్య కార్యక్రమాలు మరియు అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు.గ్రామంలో నిర్వహిస్తున్న శుభ్రత కార్యక్రమాలను ప్రత్యక్షంగా పరిశీలించిన డీఎల్పీఓ, గ్రామపంచాయతీ సిబ్బంది చేస్తున్న పనితీరును అభినందించారు. సర్పంచ్ మరియు పాలకమండలి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యదర్శి ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు, అవగాహన బోర్డులను పరిశీలించి వాటి ఏర్పాటుపై కితాబు పలికారు. ప్రజలకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించేందుకు ఈ విధంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం మంచి చర్య అని పేర్కొన్నారు.అనంతరం మునగాల గ్రామ సర్పంచ్ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్‌తో సమావేశమై గ్రామంలోని సమస్యలు, ప్రజలకు ఎదురవుతున్న ఇబ్బందులు మరియు గ్రామ అభివృద్ధికి అవసరమైన పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. తాగునీటి సదుపాయం, పారిశుద్ధ్యం, గ్రామ రహదారులు మరియు ఇతర మౌలిక వసతులపై చర్చించి, గ్రామ అభివృద్ధికి అవసరమైన పనులను ప్రాధాన్యతగా తీసుకొని అమలు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్, ఏపీవో శైలజ, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, యుగంధర్ రెడ్డి, ఎస్కే గౌస్, అక్కినపల్లి రవి,గ్రామపంచాయతీ సిబ్బంది మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు. అధికారులు గ్రామంలో జరుగుతున్న పనులను సమీక్షించి వాటిని మరింత సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు.

# పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు ఇప్పించాలి



**సంస్థాన్ నారాయణపురం,**

మార్చి 10, (ప్రజాజ్యోతి) : పశువులలో గాలికుంటు వ్యాధి నివారణ కోసం ప్రభుత్వం అందిస్తున్న టీకాలను సద్వినియోగం చేసుకోవాలని సంస్థాన్ నారాయణపురం గ్రామ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి కోరారు. మంగళవారం మండల కేంద్రంలో ప్రభుత్వ పశు వైద్యాధికారి బాలకృష్ణతో కలిసి గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి మాట్లాడుతూ సీజనల్గా వచ్చే ఈ వ్యాధుల పట్ల రైతులు జాగ్రత్తగా ఉండాలన్నారు. పశువుల ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొండేటి నరసింహ, వార్డు సభ్యులు సూరపల్లి వెంకటేష్, బల్గురి శివ, గోపాలమిత్ర శివాజీ, రైతులు గునిగంటి రాజు, ఉప్పల కృష్ణ, మద్ది అజయ్ కుమార్, పాల్గొన్నారు.

# బ్యూటీ అండ్ వెల్నెస్ ల్యాబ్ ప్రారంభం .



**నడిగూడెం, మార్చి 10, ప్రజా జ్యోతి:**

పీఎం శ్రీ పథకంలో భాగంగా స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో మంగళవారం బ్యూటీ అండ్ వెల్నెస్ ల్యాబ్ ను ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కోర్సులో లెవెల్ 1 నుండి లెవెల్ నాలుగు వరకు ఉంటాయని వాటిలో నైపుణ్యాలను పెంపొందించుకొని ఉద్యోగ, ఉపాధి అవకాశాలను పొందవచ్చు అన్నారు. పీఎం శ్రీ పథకంలో విద్యార్థులకు ఉపయోగపడే, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించే కోర్సులను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నందున ఉపయోగించుకోవాలన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో చదువుకుంటున్న విద్యార్థులు ఈ కోర్సులపై అవగాహన పెంపొందించుకొని నైపుణ్యాలను సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వైస్ ప్రిన్సిపాల్ విజయశ్రీ, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ సునీత, ఒకేషనల్ ట్రైనర్ రమాదేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మోట కొండూరు తాసిల్దారుగా రాజేంద్రప్రసాద్

**ఆలేరు మార్చి 10 ప్రజా జ్యోతి**



యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల నూతన తాసిల్దారుగా రాజేంద్రప్రసాద్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. సిసిఎల్ఏ నుండి మోట కొండూరుకు వచ్చారు. మోట కొండూరు తాసిల్దారిగా పని చేసిన నాగ దివ్య హైదరాబాద్ కు ట్రాన్స్ఫర్ అయింది.

# మంత్రి ఉత్తమ్ దంపతుల సహకారంతో గ్రామ సమాగ్రాభివృద్ధికి కృషి .. సర్పంచ్ దున్నా శ్రీనివాస.

**నడిగూడెం ,మార్చి 10 ,ప్రజా జ్యోతి:**

రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిల సహకారంతో గ్రామ సమగ్రాభివృద్ధికి కృషి చేస్తానని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ అన్నారు. నడిగూడెం మండల కేంద్రంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు 10 లక్షల రూపాయలతో చేపట్టనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు మంగళవారం శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కొరకు తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అత్యధిక నిధులు కేటాయిస్తూ ప్రత్యేక చొరవ కనభరుస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎలుగూరి నాగరాజు, ఎంపీఓ విజయలక్ష్మి,పంచాయతీ కార్యదర్శి యలకా ఉమారాణి, వార్డు సభ్యులు దున్నా లింగయ్య,దున్నా మనీషా, పోలేబోయిన విజయ నాగరాజు, నాగవరపు సరస్వతి రాము, కాసాని సతీష్ శైలజ,గుండు మహేందర్ ప్రసాద్, కాసాని మాదవి గోపీనాథ్, షేక్ నాజియా రియాజ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కాసాని వెంకన్న, గడ్డం మల్లేష్ యాదవ్, పందిరి శ్రీనివాస్ రెడ్డి, షేక్ ఇస్మాయిల్, పల్లపు శ్రీనివాస్,గుండు విజయ రామారావు,కాసాని శివకృష్ణ, దున్న రాజు, శ్రీరాముల శ్రీనివాస్, వేపూరి గవాస్కర్,వీరబాబు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# కలెక్టర్ అనురాగ్ జయంతిని కలిసిన జిల్లా మానవ హక్కుల సంఘం

## జాయింట్ కలెక్టర్ భాస్కర్ రావు చేతుల మీదగా -- అక్షర జ్యోతి క్యాలెండర్ ఆవిష్కరణ



**మోత్కూర్ మార్చి 10 (ప్రజాజ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా మానవ హక్కుల సంఘం అధ్యక్షులు ముక్కర్ల బిక్షపతి ఆధ్వర్యంలో జిల్లా నూతన కలెక్టర్ బాధ్యతలు చేపట్టిన అనురాగ్ జయంతిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు అనంతరం జాయింట్ కలెక్టర్ భాస్కర్ రావు చేతుల మీదుగా అక్షర జ్యోతి తెలుగు దినపత్రిక 2026 సంవత్సర నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు ఈసందర్భంగా జిల్లా మానవ హక్కుల సంఘం అధ్యక్షులు బిక్షపతి మాట్లాడుతూ రానున్న రోజుల్లో జిల్లాలోని అన్ని మండలాల ప్రజలకు అందుబాటులో ఉంటూ నిరుపేద బడుగు బలహీన వర్గాల ప్రజల హక్కుల పరిరక్షణ కోసం కృషి చేస్తామని తెలిపారు రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు అక్షర జ్యోతి తెలుగు దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు, ఈకార్యక్రమంలో మానవ హక్కుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు భూక్య రవీందర్ నాయక్ జిల్లా జనరల్ సెక్రెటరీ మందుల శ్రీకాంత్ జిల్లా జాయింట్ సెక్రెటరీ, ముక్కెర్ల లక్ష్మణ్ జిల్లా కమిటీ నాయకులు సురారపు నరేష్ చింతల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# పెన్షనర్ల సంఘ భవనంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



**కోదాడ టౌన్,మార్చి10 (ప్రజా జ్యోతి):**

ప్రతి కుటుంబంలో మహిళలకు సముచిత గౌరవం, గుర్తింపు లభించినప్పుడే సాధికారత సాధ్యమవుతుందని పలువురు మహిళ ప్రజా ప్రతినిధులు, పెన్షనర్ల సంఘం ప్రతినిధులు పేర్కొన్నారు. ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా మంగళవారం కోదాడ పట్టణంలోని పెన్షనర్ల సంఘ భవనంలో ఉపాధ్యక్షురాలు భ్రమరాంబ అధ్యక్షతన మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 12వ వార్డు కౌన్సిలర్ పద్మావతి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ నేడు మహిళలు పురుషులతో పాటు అన్ని రంగాల్లో సమానంగా ముందంజలో ఉన్నారని తెలిపారు. రాజకీయాల్లో సైతం ప్రజా ప్రతినిధులుగా రాణిస్తూ ప్రజలకు సేవలు అందిస్తున్నారని మహిళలు రాణిస్తేనే సమాజం సుభిక్షంగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ఆదర్శ రైతు భూక్య తిరుపతమ్మ, రైతు కూలీల మేస్త్రి పద్మావతి, పారిశుద్ధ్య కార్మికులు ముత్యాలమ్మ, వెంకమ్మలను శాలువా, పూల బొకేలతో ఘనంగా సన్మానించారు. విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఉమాదేవి సౌజన్యంతో నిర్వహించిన క్రీడా పోటీల్లో విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో భ్రమరాంబ, శోభారాణి, లక్ష్మీ సామ్రాజ్యం, మాజీ కౌన్సిలర్ కొల్లా ప్రసన్నలక్ష్మి, పద్మ, తిరుపతమ్మ మహిళా ప్రతినిధులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాన్ని పరామర్శించి లక్ష ఆర్థిక సహాయాన్ని అందజేసిన ఎమ్మెల్యే కుంభం



**భువనగిరి,రూరల్ మార్చ్ 10**

(ప్రజాజ్యోతి)భువనగిరి,మండలం బిఎన్ తిమ్మాపురం,గ్రామస్థులు కీ శే,డొంకేన కేతమ్మ,డొంకేన నరేష్ గౌడ్,డొంకేన,సురేష్ గౌడ్ లు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో గ్రామ,సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి సమాచారం మేరకు,భువనగిరి నియోజకవర్గంఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మృతులకు నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.అనంతరం తన వంతు,తక్షణ సహాయంగా 100,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు రోడ్డు,ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు వ్యక్తులు చనిపోవడం చాలా బాధాకరమని వారి,కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని వారి,కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని కోరారు.అలాగే కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ఆ కుటుంబానికి అండగా ఉంటుందని అన్నారు.

# జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైన సహస్ర

నిడమానూరు,మార్చి 10(ప్రజాజ్యోతి): జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిన సహస్ర... రాష్ట్రస్థాయికి కూడా సహస్ర ఎంపికవాడం హర్షనీయం.మంగళవారం నల్లగొండ డైట్ కళాశాలలో నిర్వహించిన పీఎం శ్రీ స్కూల్ జిల్లా స్థాయి మోడల్ యునైటెడ్ నేషన్స్ క్రీడా పోటీల్లో సహస్ర విద్యార్థిని జిల్లా స్థాయిలో తృతీయ బహుమతి గెలుచుకున్నది. నిడమనూరు మోడల్ స్కూల్ విద్యార్థిని సహస్ర క్రీడా పోటీల్లో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయిలో తృతీయ బహుమతి సాధించడమే కాకుండా రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం జరిగింది. ఈ కార్యక్రమం మొత్తానికి హానర్ బుల్ చైర్మన్ గా పాఠశాలకు చెందిన బి శివాని వ్యవహరించారు.దీనికి గైడ్ టీచర్,డిస్టిక్ రిసోర్స్ పర్సన్ గా శ్రీనివాస్ రెడ్డి ,పిజిటిఎకనామిక్స్ వ్యవహరించారు.ఈ విజయాన్ని సాధించిన సహస్రను గైడ్ టీచర్ ను పాఠశాలలోని సోషల్ టీచర్లందరిని ప్రిన్సిపల్ బి నిర్మల ,ఉపాధ్యాయుని ,ఉపాధ్యాయులు అభినందనలు తెలుపుతూ శాలువాలతో సత్కరించడం జరిగింది.




# పదోన్నతి పొందిన దామరచర్ల ఎంపీడీవోకు కుల సంఘాల ఆధ్వర్యం లో ఘన సన్మానం

**దామరచర్ల, మార్చి 10,( ప్రజాజ్యోతి ):**

దామరచర్ల ఎంపీడీవో గా పనిచేస్తున్న అలివేలు మంగమ్మ జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవోగా ప్రమోషన్ పొందిన సందర్భంగా బీసీ, ఎస్సీ, ఎస్టి కుల సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం లో ఆమెను శాలువాతో ఘనంగా సన్మానించి, స్వీట్లు తినిపించారు. ఈ సందర్భంగా బీసీ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్ మాట్లాడుతూ బలహీన వర్గాలకు చెందిన ఎంపీడీవో మంగమ్మ జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ గా ప్రమోషన్ పొందడం అభినందనీయ మన్నారు. ఎంపీడీవో గా పార్టీలకతీతంగా పేద వర్గాలకు న్యాయం చేస్తూ తన వృత్తిలో ఎక్కడ మచ్చ లేకుండాపనిచేస్తూ పోవడం వలన ఈరోజు ఉన్నత స్థాయి పదవి అందుకోవడం జరిగింద న్నారు.ఇదేవిధంగామునుముందు ఇంకా అనేక ఉన్నత పదవులను అధిరోహించాలనిఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సందాల శంభయ్య మాదిగ, దామరచర్ల మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు గుగులోతు శారద నాయక్, గిరిజన సంఘం నాయకులు లక్కీసింగ్ నాయక్, అర్జున్ నాయక్, మేష నాయక్,బైరం లక్ష్మీనారాయణ, లక్ష్మి, సుధా, రాజేశ్వరి, సుమలత తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# నేడు మెగా హెల్త్ క్యాంపు -- ప్రజలకు ఉచిత వైద్య సేవలు

**గరిడేపల్లి,మార్చి 10(ప్రజా జ్యోతి):**

ప్రజలకు మెరుగైన ఉచిత ఆరోగ్య సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం నిర్వహిస్తున్న 99 రోజులు ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా కల్మల్ చెరువు గ్రామంలో నేడు మెగా హెల్త్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు పిహెచ్ సి మెడికల్ ఆఫీసర్ తెలిపారు.సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం కల్మల్ చెరువు గ్రామ పిహెచ్ సి పరిధిలోని పెద్దలు,మహిళలు,యువత పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ఆరోగ్యా న్ని పరీక్షించించుకొలన్నారు. రక్తపోటు,షుగర్,సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించడంతో పాటు అవసరమైన వారికి వైద్య సలహాలు ఇచ్చేందుకు గైనకాలజిస్ట్, ఆర్థోపెడేషియన్,నేత్ర వైద్యుడు, దంతవైద్యుడు, జనరల్ మెడిసిన్, శిశువైద్యుడు అందుబాటులో ఉంటారని తెలిపారు.ప్రజల ఆరోగ్యంపై అవగాహన పెంచడమే ఈ మెగా హెల్త్ క్యాంప్ ప్రధాన లక్ష్యమని వారు తెలిపారు.ప్రజలు ఇలాంటి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని వైద్యులు సూచించారు.

# హెడ్ కుక్,అసిస్టెంట్ కుక్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

నిడమానూరు,మార్చి 10(ప్రజాజ్యోతి): నిడమానూరు మండల కేంద్రంలోని కస్తూర్బి గాంధీ బాలికల పాఠశాల , జూనియర్ కళాశాలలో కాంట్రాక్ట్ పద్ధతిలో హెడ్ కుక్ , సహాయ వంట మనిషిగా చేసేందుకు మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాధికారి లావూరి వెంకన్న తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెడ్ కుక్ 10వ తరగతి ,సహాయ వంట మనిషి 7వతరగతి అర్హత కలిగి 40ఏళ్ల లోపు వయసు కలిగి ఉండాలని నిడమానూరు మండలానికి సంబంధించిన స్థానిక అభ్యర్థులు 14వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉందని తెలిపారు.ఈ దరఖాస్తులను మండల విద్యాధికారి లావూరి వెంకన్న నందు సమర్పించగలరు.పూర్తి వివరాలకు సెల్. నెం 7993354872 కు సంప్రదించాలని కోరారు.




## చింతకుంట్ల జడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ

నేరేడుచర్ల మార్చి 10 ( ప్రజా జ్యోతి) నేరేడుచర్ల మండలం చింతకుంట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏడిపాల వెంకటరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమం గ్రావీజీఖీ లయన్ ఏదుల అంజిరెడ్డి సౌజన్యంతో సుమారు రూ.3000 విలువైన పరీక్ష సామగ్రితో ఏర్పాటు చేయబడింది. ఈ సందర్భంగా ఏదుల అంజిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ఆనందకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ చల్లా ప్రభాకర్ రెడ్డి, జిలకర రామస్వామి, కందిబండ శ్రీనివాస్, ములగుండ్ల వెంకటరెడ్డి, బాల వెంకటేశ్వర్లు, గంధం శావయ్య తదితరులు పాల్గొన్నారు.




# నూతన సాంకేతిక విధానాలపై రైతులను ప్రోత్సహించాలి

**గరిడేపల్లి,మార్చి 10(ప్రజా జ్యోతి):**




రైతుల ఆదాయం పెంపు కోసం శాస్త్రవేత్తలు నూతన సాంకేతిక విధానాలపై రైతులను ప్రోత్సహించాలని దక్షిణ తెలంగాణ మండలం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం పాలెం అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసర్చ్ డాక్టర్ ఎల్. కృష్ణ పేర్కొన్నారు.మంగళ వారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం గడ్డిపల్లి కే.వి.కే లో నిర్వహించిన శాస్త్రీయ సలహా సంఘం సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా శాస్త్రవేత్తలు ఆధునిక వ్యవసాయ సాంకేతికతపై రైతులకు నిరంతరం అవగాహన కల్పించాలని సూచించారు.వరికి ప్రత్యామ్నా యంగా ఆరుతడి పంటలను ప్రోత్సహించడం, సమగ్ర వ్యవసాయ విధానాలు,ప్రకృతి వ్యవసాయం మరియు సేంద్రియ వ్యవసాయంపై రైతులకు మార్గ నిర్దేశనం చేయాలని తెలిపారు.ఈ సందర్భంగా కే.వి.కే సీనియర్ సైంటిస్ట్ అండ్ హెడ్ ఇంచార్జి డి.నరేశ్,సిహెచ్. నరేష్,ఏ. కిరణ్,డి.ఆదర్శ్,డా.పి.అక్షిత్ సాయి, యన్.సుగంధి 2025--26 సంవత్సరం లో నిర్వహించిన వివిధ కార్యక్రమాలను వివరించారు.అనంతరం శాస్త్రవేత్తలు తమ తమ విభాగాల్లో చేపట్టిన కార్యక్రమాలపై వివరాలు వెల్లడించారు. ఈ సమావేశంలో నాబార్డు డీడీఎం డి. రవీందర్ నాయక్,ప్రొఫెసర్ డా.ఎన్. ప్రవీణ్,జిల్లా వ్యవసాయ అధికారి జి.శ్రీధర్ రెడ్డి,కంపసాగర్ కే.వి.కే హెడ్ డా.పి.చంద్రశేఖర్,మండల వ్యవసాయ అధికారి డి.ప్రీతం కుమార్,జిల్లా ఉద్యాన అధికారి ఎం.మహేష్,శాస్త్రీయ సలహా సంఘ సభ్యులు మరియు రైతులు పాల్గొన్నారు.

# మానసిక ఒత్తిడి వీడి పరీక్షల్లో విజయం సాధించాలి

**విద్యార్థులు పరీక్షల పట్ల భయం విడాలి**

**మానసిక,వ్యక్తిత్వ వికాస నిపుణులు చారుగాండ్ల రాజశేఖర్**

**కోదాడ టౌన్, మార్చి10 ( ప్రజా జ్యోతి):**




పదో తరగతి వార్షిక పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు మానసిక ఒత్తిడికి లోనుకాకుండా ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని మానసిక, వ్యక్తిత్వ వికాస నిపుణులు చారుగుండ్ల రాజశేఖర్ సూచించారు. మంగళవారం బాలాజీనగర్‌లోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో విజయీభవ ట్రస్ట్ ఆధ్వర్యంలో 'జయంబు నిశ్చయంబురా' అనే అంశంపై విద్యార్థులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువును భారంగా కాకుండా ఇష్టంగా చదివినప్పుడే ఫలితాలు బాగుంటాయని ఆయన పేర్కొన్నారు. పరీక్షల చివరి దశలో అనుసరించాల్సిన విద్యా మెళకువలను విద్యార్థులకు నేర్పించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి హెచ్ డబ్ల్యు ఓ నాగజ్యోతి, నాగేశ్వరరావు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# గాదరి కిషోర్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన మోత్కూరు కౌన్సిలర్లు



**మోత్కూర్, మార్చి 10 (ప్రజాజ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు తుంగతుర్తి నియోజకవర్గ తొలి శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్‌ను హైదరాబాద్‌లోని వారి నివాసంలో మోత్కూరు మున్సిపల్ పరిధి కొండగడప 3వ వార్డు కౌన్సిలర్ సుల్తాన్ స్వామి, 4వ వార్డు కౌన్సిలర్ కొండ శోభ సోమల్లు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యలపై వారు చర్చించినట్లు తెలిపారు. అనంతరం డాక్టర్ గాదరి కిషోర్ కుమార్‌కు శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యూత్ నాయకులు దొండ మహేందర్, మధు, పరమేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# శిలాఫలకం వివాదం.. ఎంపీవోకు వినతి పత్రం

చింతలపాలెం, మార్చి 10 (ప్రజా జ్యోతి): చింతలపాలెం గ్రామపంచాయతీ భవనం వద్ద ఉన్న శిలాఫలకాన్ని పెయింట్ వేసి కప్పివేశారని ఆరోపిస్తూ సీపీఐ నాయకులు మండల ఎంపీవోకు ఫిర్యాదు చేశారు. గ్రామపంచాయతీ భవనం నిర్మాణ సమయంలో అప్పటి పాలక వర్గం గుర్తుగా ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని గతంలో పాలకవర్గాలు మారినా అలాగే ఉంచినప్పటికీ, ప్రస్తుతం కక్షపూరిత రాజకీయాలతో కావాలనే దానిపై పెయింట్ వేసి కప్పివేశారని ఆరోపించారు. ప్రభుత్వ భవనాలకు సంబంధించిన శిలాఫలకాలు చారిత్రక గుర్తులుగా పరిగణించబడతాయని పేర్కొంటూ, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి శిలాఫలకాన్ని తిరిగి యథాస్థితికి తీసుకురావాలని సీపీఐ నాయకుడు చిత్తలూరి వీరబాబు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గంధం చంద్రయ్య, చింతిరాల సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీవో వివరణ:

చింతలపాలెం గ్రామపంచాయతీ కార్యాలయంలో శిలాఫలకంపై నల్ల రంగు వేసిన విషయం తమ దృష్టికి వచ్చిందని ఎంపీవో భూపాల్ రెడ్డి తెలిపారు. దీనిపై రెండు రోజుల్లో చర్యలు తీసుకోవాలని సర్పంచ్, గ్రామపంచాయతీ కార్యదర్శికి నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు.



# సమస్యలకు...సవాళ్లకు పరిష్కార మార్గాలకు అద్దం పడుతున్న నాటికలు

## – ప్రముఖ పారిశ్రామికవేత్త జయిని మురళి

**మిర్యాలగూడ,మార్చి 10,( ప్రజాజ్యోతి ):**

తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ, మరియు ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మిర్యాలగూడ, సాంస్కృతిక కళా కేంద్రం మిర్యాలగూడ ల సంయుక్త ఆధ్వర్యంలో కళాభారతిఆడిటోరియంలో నిర్వహిస్తున్న నందినీ అవార్డ్స్ - 2026 జాతీయస్థాయి పద్య నాటక,సాంఘిక నాటక పోటీలు మరియు నృత్యోత్సవాలు రెండవ రోజు ప్రముఖ పారిశ్రామికవేత్త








జయిని మురళి, ఆల్ పెన్షనర్స్ అండ్ రిసోర్స్ రిటైర్డ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు నూకల జగదీశ్ రెడ్డి జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నాటిక, నాటకాలు నేడుసమాజం లో పెచ్చరిల్లుతున్న వివిధ ధోరణులను కళ్లకు కట్టాయన్నారు.ఆయా సమస్యలను, సవాళ్లనూ ప్రతిభావంతంగాచర్చించి, పరిష్కారాలను కూడా సూచించాయన్నారు. మొదటగా సిరిమువ్వ నాట్యమండలి మిర్యాలగూడ మాస్టారు రాము, అభినయ రుద్రనాట్యమండలి ఖమ్మం మాస్టారు ఫణి కుమార్ సంయుక్తంగా చిన్నారులచే నృత్య ప్రదర్శన నిర్వహించారు. అనంతరం చిన్నారులకు అతిధులచే షీల్డు , సర్టిఫికెట్లను అందజేశారు.అద్దెపల్లి, ఆరాధ్యుల ఆర్ట్స్, తెనాలి, గుంటూరు వారిచే ఎవరు అనే సాంఘిక నాటిక,శ్రీకరణం సురేష్ మెమోరియల్ థియేటర్, గుంటూరు వారిచే తరమెల్లి పోతున్నది అనే సాంఘిక నాటిక,అభినయ ఆర్ట్స్ గుంటూరు వారిచే ఇంద్రప్రస్థ అనే నాటికలను ప్రదర్శించడం జరిగింది.ప్రదర్శనఅనంతరం నాటిక లో పాల్గొన్న నటీనటులకు ప్రోత్సాహక బహుమతులతో పాటు షీల్డను అందజేశారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ సాంస్కృతిక కళా కేంద్రం వ్యవస్థాపక తడకమళ్ళరామచంద్రరావు,అధ్యక్షుడురామావతారం, ప్రధాన కార్యదర్శి పులి కృష్ణమూర్తి శర్మ, కోశాధికారి వెంకటలక్ష్మీనారాయణ శర్మ,సాయిలు, సత్యనారాయణ చారి, లక్ష్మయ్య, ఎల్లయ్య, సత్యనారాయణ, శ్రీనివాసరావు,రాఘవయ్య,శైలజ, సరస్వతి, నాగమణి, ఉపేందర్, బాబురావు, వీరప్రతాప్, టంగుటూరి రాజారాం తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 12 న జరిగే శిక్షణ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

నల్గొండ మార్చి 10(ప్రజా జ్యోతి ప్రతినిధి): ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక లో భాగంగా నూతనంగా ఎన్నికైన సర్పంచులు, మున్సిపల్ చైర్మన్లు, మున్సిపల్ కౌన్సిలర్లకు ఈనెల 12 న నల్గొండ జిల్లా కేంద్రంలో ఇవ్వనున్న ఒకరోజు శిక్షణ కార్యక్రమానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. ఇదే విషయమై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు మంగళవారం హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజాపాలన- ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల కార్యచరణ ప్రణాళిక తో పాటు, ప్రభుత్వ ప్రాధామ్య పథకాలపై అందరు సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లకు తెలియజేసే విధంగా శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు. ముఖ్యంగా ఈ శిక్షణ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, మున్సిపల్ వార్డు సభ్యులకు 99 కార్యచరణ ప్రణాళిక, ప్రభుత్వం అమలు చేస్తున్న ముఖ్యమైన పథకాల పై అవగాహన, సర్పంచులు, మున్సిపల్ వార్డు సభ్యుల బాధ్యత తదితర అంశాలపై స్పష్టంగా వివరించడం జరుగుతుందని ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా వారికి అవసరమైన శిక్షణ మెటీరియల్, తాగునీరు, టాయిలెట్లు, ఇతర అన్ని సౌకర్యాలు కల్పించాలని అన్ని పథకాలపై అవగాహన కల్పించే విధంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్, ఫ్లెక్సీలు, బ్యానర్లు, కరదీపికలు వంటివి తయారు చేయాలని తెలిపారు. అంతకుముందు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు జిల్లా కలెక్టర్లతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన -ప్రగతి ప్రణాళిక లో భాగంగా మార్చి 6 నుండి 15 వరకు నిర్వహిస్తున్న ప్రధానాంశమైన పరిశుభ్రత, పైళ్ల క్లియరెన్స్ సందర్భంగా అన్ని జిల్లాల నుండి కార్యక్రమాన్ని బాగా నిర్వహించడం పట్ల కలెక్టర్లను అభినందించారు. అలాగే ప్రజా పాలన- ప్రగతి ప్రణాళికపై ఈ నెల 12 న అన్ని జిల్లాల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, మున్సిపల్ వార్డు సభ్యులకు నిర్వహించే శిక్షణ కార్యక్రమానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన అన్ని ఏర్పాటు చేయాలని, దీని ద్వారా స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడమే కాకుండా, అన్ని కార్యక్రమాలలో వారు చురుకుగా పాల్గొనేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఒకరోజు శిక్షణ కై స్పష్టమైన ప్రణాళిక రూపొందించాలని, ముఖ్యమైన 10 అంశాలకు సంబంధించి వారికి అర్థమయ్యే విధంగా వివరించడంతో పాటు, ప్రభుత్వ ప్రాధామ్య పథకాలపై తెలియజేయాలని చెప్పారు. అలాగే ప్రజా పాలన- ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల పాటు చేపట్టే అన్ని కార్యక్రమాలపై ఎప్పటికప్పుడు నివేదికలను పంపించడంతోపాటు, డాక్యుమెంటేషన్ చేయాలని, కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున అర్థవంతంగా నిర్వహించాలని చెప్పారు. ఈ శిక్షణ కార్యక్రమానికి జిల్లాలోని ఇన్చార్జి మంత్రితో పాటు, మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, శాసనమండలి సభ్యులు, శాసనసభ సభ్యులు, ఇతర ప్రజా ప్రతినిధులు అందరినీ ఆహ్వానించాలన్నారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, సిపిఓ శ్రీనివాస్, జిల్లా అధికారులు, త హాజరయ్యారు.

# అనాజీపురం గ్రామంలో ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం



**మోత్కూర్ మార్చి 10 (ప్రజాజ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని అనాజీపురం ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, గ్రామ అభివృద్ధి చర్యలు, ప్రజలకు అందుబాటులో ఉన్న సేవల గురించి గ్రామస్తులకు వివరించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని నాయకులు సూచించారు. గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ శోభన్,సర్పంచ్ బీసీ వెంకన్న గౌడ్, ఉప సర్పంచ్ గోరు పెల్లి శ్రీనివాస్ రెడ్డి, గ్రామ శాఖ సిబ్బంది, చుక్క పరశురాములు, సింగారం బుగ్గమ్మ, మాతంగి ఎల్లమ్మ, డెంకల వెంకన్న, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ మండల అభివృద్ధి పద్మావతి రెడ్డికే సాధ్యం:

## సర్పంచ్ పాలకి సురేష్

**రూ. 14 కోట్లతో దొరకుంట, కాపుగల్లు డబుల్ రోడ్డు మంజూరు**

**ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిని ఘనంగా సత్కరించిన గ్రామస్తులు**

**కోదాడ రూరల్, మార్చి 10 (ప్రజాజ్యోతి):**

కోదాడ మండల సర్వతోముఖాభివృద్ధి కేవలం ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డితోనే సాధ్యమని దొరకుంట సర్పంచ్ పాలకి సురేష్ స్పష్టం చేశారు. మండల పరిధిలోని దొరకుంట గ్రామం నుండి కాపుగల్లు వరకు అత్యంత కీలకమైన రహదారిని రూ. 14 కోట్ల నిధులతో డబుల్ రోడ్డుగా మార్చేందుకు ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ చూపి నిధులు మంజూరు చేయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.సోమవారం ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిని సర్పంచ్ పాలకి సురేష్ గ్రామ పెద్దలతో కలిసి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమెకు శాలువా కప్పి, బొకే అందజేసి ఘనంగా సత్కరించారు. అనంతరం సర్పంచ్ సురేష్ మాట్లాడుతూ, దొరకుంట, కాపుగల్లు గ్రామాల మధ్య విడదీయలేని సంబంధాలు ఉన్నాయని, ప్రజల రాకపోకలకు ఈ రహదారి ఎంతో కీలకమని పేర్కొన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల ఇబ్బందులు ఎదుర్కొన్న ఈ ప్రాంత వాసుల కష్టాలను గుర్తించి, భారీ నిధులతో డబుల్ రోడ్డు మంజూరు చేయించిన ఎమ్మెల్యేకు గ్రామస్తుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ అభివృద్ధి పనులు పూర్తయితే కోదాడ



మండలంలో రవాణా వ్యవస్థ మరింత మెరుగుపడుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పత్తిపాక వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ గద్దల వెంకటేశ్వర్లు, పత్తిపాక కృష్ణ, ఒగ్గు నాగేంద్రబాబు, బ్రహ్మం మరియు ఇతర ముఖ్య నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# నెల రోజులపాటు పశు వులకి ఉచిత గాలి కుంటూ నివారణ టీకాలు



పెన్ పహాడ్ మార్చ్ 10( ప్రజా జ్యోతి):

గాలికుంటు నివారణ టీకా కార్యక్రమం లో భాగంగా మండలంలోని గాజుల మల్కాపురం గ్రామంలో సర్పంచ్ నాతాల వెంకటరెడ్డి మండల పశువైద్యాధికారి అనంతుల వెంకన్నతో కలిసి మంగళవారం పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇరువురు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సహకారం తో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, పశు వైద్య పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మండలం లో 29 గ్రామపంచాయతీలలో గాలి కుంటూ నివారణ టీకా కార్యక్రమం మార్చ్ 10 నుండి ఏప్రిల్ 10 వరకు నెల రోజుల పాటు ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలిపినారు .పశు వైద్య శిబిరాలను రైతు సోదరులు పాడి రైతులు తమ పశువులకు ఈ టీకా వేయించుకోవాలని సూచించినారు .కార్యక్రమం లో భాగంగా మంగళవారం గాజుల మల్కాపురం గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరాన్ని ఈ టీకా కార్యక్రమం ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమం లో 65పశువులకి ఈ టీకా వేయటం జరిగింది , ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ బండి రామకృష్ణ రెడ్డి, మండల పశు వైద్యాధికారి అనంతుల వెంకన్న, గోపాల మిత్రలు దూదిపాల నగేష్ ,మహబూబ్ అలీ, మాతంగి సైదులు రైతులు పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ డైరెక్టర్ కు ఘన సన్మానం

పెన్ పహాడ్ మార్చ్ 10( ప్రజా జ్యోతి):

మండల పరిధిలోని ధూపహాడ్ గ్రామానికి చెందిన సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అర్థి కేశవులు మార్కెట్ కమిటీ డైరెక్టర్గా ఒక సంవత్సరం పదవీకాలం పూర్తి చేసుకున్న సందర్భంగా ఏఐసిసి సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ రెడ్డి సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి పూలమాలలతో శాలువాలు కప్పి ఘనంగా సన్మానించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకునిగా క్రమశిక్షణ కలిగిన నాయకునిగా రాంరెడ్డి దామోదర్ రెడ్డి కి ప్రథమ అనుచరుడిగా ఉన్న అర్థి కేశవులు మార్కెట్ కమిటీ డైరెక్టర్గా సంవత్సరం పదవీకాలం పూర్తి చేసుకోవడంతో ఘనంగా సన్మానించడం జరిగిందని వారన్నారు ఈ కార్యక్రమంలో మహాత్మా గాంధీ ఎల్ 27 లిఫ్ట్ వైస్ చైర్మన్ దొంగరి సోమేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు బిట్టు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు



# లక్ష్యంతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

## మేడి హరికృష్ణ ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక చైర్మన్



నల్గొండ మార్చి 10 (ప్రజా జ్యోతి ప్రతినిధి): విద్యార్థులందరూ లక్ష్యంతో కష్టపడి చదివి మంచి ప్రతిభ కనబరిచి ఉన్నంత శిఖరాలను అధిరోహించాలని ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక చైర్మన్ మేడి హరికృష్ణ పేర్కొన్నారు. చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు ఆసరా సంస్థ ఆధ్వర్యంలో వార్షిక పరీక్షల సామాగ్రిని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యాదయ్య తో కలిసి మంగళవారం రోజు అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ మేడి హరికృష్ణ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థి జీవితంలో కీలకమని క్రమశిక్షణతో చదివి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ బెల్లీ భవాని, వార్డు సభ్యులు సిరిపంగి మధు, జాల సైదులు, ఉపాధ్యాయులు నీరజ, చంద్రయ్య, ఫాతిమా, సుల్తాన్, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

# 2028లో మళ్ళీ వస్తామయ్య.... ఎర్రబెల్లి శ్రీలింగమంతుల స్వామి

-నాల్గోవ రోజుకి చేరుకున్న ఎర్రబెల్లి జాతర

-ప్రశాంతంగా ముగిసిన ఎర్రబెల్లి శ్రీ లింగమంతుల జాతర

-చివరి రోజు భక్తులతో కిక్కిరిసిన ఎర్రబెల్లి శ్రీ లింగమంతుల గుట్ట

-రాష్ట్ర, జిల్లాల నలుమూల నుంచి గత ఏడాది కంటే ఈ ఏడాది భారీగా తరలివచ్చి మొక్కులు తీర్చుకున్న భక్తులు

నిడమనూరు,మార్చి 10(ప్రజాజ్యోతి):





ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ప్రసిద్ధి గాంచిన ఎర్రబెల్లి శ్రీలింగమంతుల స్వామి జాతర యాదవులు నిర్వహించే జాతరలో పెద్దగట్టు (దురాజ్పల్లి) తర్వాత నల్లగొండ జిల్లా నిడమనూరు మండలం ఎర్రబెల్లి





శ్రీలింగమంతుల స్వామి జాతర.. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రెండోస్థానంలో నిలిచింది. రెండేళ్ళకోసారి జరిగే ఈ జాతరకు యాదవులు ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్నామని ఆలయ చైర్మన్ మన్నెం వెంకన్న యాదవ్ తెలిపారు. ఈసందర్భంగా ఆలయ చైర్మన్ మన్నెం వెంకన్న యాదవ్ మాట్లాడుతు శనివారం మార్చి07న రాత్రి 8గంటలకు ఎర్రబెల్లి గ్రామయాదవులు మందగంపలతో జాతర మొదలై ముంగళవారం 10తేదిన సాయంత్రం 5గంటలకు యలమంతమ్మ బోనాలు సమర్పిన తర్వాత మాణిక్యాలదేవి గొర్రెల మంద ప్రవేశంతో జాతర ముగిసిందని ఎర్రబెల్లి శ్రీ లింగమంతుల స్వామి ఆలయ చైర్మన్ మన్నెం వెంకన్న యాదవ్ తెలిపారు.ఎర్రబెల్లి శ్రీ లింగమంతుల జాతరకు ఉమ్మడి నల్లగొండ జిల్లాలతో పాటు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జిల్లాల నలుమూల నుంచి భక్తులు వచ్చి ఎర్రబెల్లి శ్రీ లింగమంతుల స్వామికి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. నాలుగురోజుల పాటు జరిగిన జాతరలో సోమవారం, మంగళవారం భక్తులు సుమారు 50-60వేల మందికిపైగా భక్తులు లింగమంతుల స్వామిని దర్శించుకున్నారు. అదేవిధంగా ఎర్రబెల్లి శ్రీలింగమంతుల జాతర సందర్భంగా తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నలుముల నుంచి భక్తులు అధికసంఖ్యలో రావడంతో రహదారిపై ట్రాఫిక్ జామ్ కాకుండా, భక్తులు ఇబ్బందులు పడకుండా ముందస్తుగా హాలియ సీఐ డి.సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తూ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నిడమానూరు మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం, యడవెల్లి వల్లభ్ రెడ్డి, సర్పంచ్ ఐతగోని మధు, తహశీల్దార్ జంగాల కృష్ణయ్య,పోలె డేవిడ్, కొండా శ్రీనివాస్ రెడ్డి, ముంగి శివమారయ్య, నర్సింగ్ విజయ్ కుమార్, ఉప సర్పంచ్ కందుకూరి నవీన్, దేవి రెడ్డి నాగిరెడ్డి,మేరెడ్డి వెంకటరమణ, ఆలయ కమిటి మెంబర్లు,కానిస్టేబుల్ ,తదితరులు ,పాల్గొన్నారు.



# బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి

## పది విద్యార్థినిలకు పరీక్ష ప్యాడ్స్,సామాగ్రి పంపిణి



**మిర్యాలగూడ, మార్చి 10,( ప్రజాజ్యోతి ):**

సాంఘిక సమానత్వం కోసం జీవితాంతం కృషి చేసిన సావిత్రి బాయి పూలే 129వ,వర్ధంతి సందర్భంగామంగళవారం బీసీ జేఏసీ పట్టణ అధ్యక్షడు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ పట్టణంలో బీసీ బాలికల వసతి గృహంలో మంగళవారం ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా బీసీ బాలికల వసతిగృహంలో పదవతరగతి పరీక్షలు వ్రాసే విద్యార్థినిలకు పరీక్ష ప్యాడ్స్,పెన్నులు, సామాగ్రి పంపిణి చేశారు. వెంకటేశ్వర్లుమాట్లాడుతూ సమాజంలో అణచి వేతకు గురవుతున్న మహిళలకు,బడుగు బలహీన వర్గాలకు విద్యను అందించడానికి సావిత్రిబాయి చేసిన త్యాగం మరువలేని దన్నారు.ఆ కాలంలో మహిళలుచదువుకోవడమే నేరంగా భావించే పరిస్థితుల్లో,ఎన్నో అవమానాలను భరించి దేశంలోనే మొదటి మహిళాఉపాధ్యాయురాలిగా రికార్డు సృష్టించారని గుర్తుచేశారు. జ్యోతిరావు పూలే అడుగుజాడల్లో నడుస్తూ, బాల్య వివాహాల నిర్మూలనకు, వితంతుపునర్వివాహాలకు ఆమె అహర్నిశలు కృషి చేశారని కొనియాడారు. ఆనాటి బ్రాహ్మణీయ కోణానికి వ్యతిరేకంగా పోరాడి దళిత బహుజన బడుగుల కోసం వారు చదువులు చెప్పారనిఅ న్నారు ఈ రోజుల్లో కూడా మహిళలు అనేక ఆటు పోట్లకు గురవుతున్నారని వారందరూ సావిత్రిబాయి పూలేని ఆదర్శంగా తీసుకొని ఎక్కడైతే అణచివేతకు గురైనారో అక్కడ చదువుతూ సమాధానంచెప్పాలన్నారు భారతదేశంలో మహిళలు చదువుకుని పూలే ఆశయ సాధన కొరకు కృషి చేయాలన్నారు ఈ కార్యక్రమంలోబీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు యర్రబెల్లి దుర్గయ్య రజక, బీసీ యువజన సంఘం పట్టణ కార్యదర్శి దోనేటి శేఖర్ ముదిరాజ్, బీసీ మహిళా సంఘం మిర్యాలగూడ నియోజకవర్గం అధ్యక్షురాలు సందేన బోయిన జయమ్మ, బీసీ యువజన సంఘం జిల్లా కార్యదర్శి కుమ్మరికుంట్ల సుధాకర్ రజక,బీసీ మహిళా సంఘం పట్టణ అధ్యక్షురాలు మండలి సావిత్రి,బీసీ యువజన సంఘం జిల్లా నాయకులు ఉరిబండి శ్రీనివాస్ యాదవ్,బీసీ యువజన నాయకులు ఎస్ పి నాయుడు, బంటు సైదులు ముదిరాజ్, భాషం శ్రీనివాస్, విజయ, జ్యోష్ణ, ఇందు,హేమలత, శైలజ, మనీషా, అశ్విని, ప్రియదర్శిని, శ్రీజ, అనన్య, రేణుక, ధనలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ సిబ్బంది క్రమశిక్షణతో విధులు నిర్వహించాలి .. మున్సిపల్ చైర్మన్ బాలమణి





**ఆలేరు మార్చి 10 ప్రజా జ్యోతి**

ఆలేరు పట్టణంలో మున్సిపల్ సిబ్బంది అందరూ క్రమశిక్షణతో విధులు నిర్వహించి తమ పనులు చేసుకోవాలని ఆలేరు మున్సిపల్ చైర్మన్ బాలమణి అన్నారు. మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో మున్సిపల్ కార్యాలయం ఆవరణంలో సిబ్బందితో సమావేశం నిర్వహించి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆలేరు మున్సిపాలిటీ పారిశుద్ధమైన పట్టణంగా తీర్చిదిద్దుటకు సిబ్బంది అందరూ కృషి చేయాలని తెలిపారు. సిబ్బంది యొక్క సమస్యలను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని కమిషనర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, మేనేజర్ జగన్మోహన్, రెండోవాడు కౌన్సిలర్ మరియమ్మ, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# మహిళల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం కృషి

### మహిళలు అన్ని రంగాలలో ముందడుగు వేస్తున్నారు

### మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి

### జిల్లా ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ మహిళా కమిటీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం



**నల్గొండ మార్చి 10 (ప్రజా జ్యోతి ప్రతినిధి):**

రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థిక అభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందని నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ చైర్మన్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మంగళవారం స్థానిక రెన్సీ రెస్టారెంట్ లో నల్గొండ జిల్లా ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ మహిళా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో మేయర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ అన్ని రంగాల్లో మాదిరిగా ఫోటోగ్రఫీ రంగాల్లో కూడా మహిళలు రాణించడం అభినందనీయమన్నారు. ప్రతి ఒక్క రాజకీయ నాయకుడు తనని



తాను పాపులర్ కావాలంటే సాధనం ఫోటోగ్రాఫర్ అని అలాంటి మంచి వృత్తిలో మీరు ఉన్నందుకు గర్వపడాలన్నారు. మహిళలు ఏ రంగంలో లైనా మగవారికి దీటుగా పోటీపడి ఆ రంగంలో రాణిస్తున్నారని తెలిపారు. కుటుంబంలో మహిళ తాను ఎంచుకున్న రంగంలో విజయం సాధిస్తే ఆ కుటుంబం ఆర్థిక అభివృద్ధి సాధిస్తుందని తెలిపారు. మహిళా ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహిళా దినోత్సవ కార్యక్రమానికి నన్ను ఆహ్వానించినందుకు నాకు ఆనందంగా ఉందని అన్నారు. మహిళలు ఎవరైనా ఏ సమస్య ఉన్న నా దగ్గరికి నిరభ్యంతరంగా రావచ్చని పేర్కొన్నారు.ఈ సందర్భంగా అందరికీ మహిళా దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు. మహిళా జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు కొత్తపల్లి అనురాధ, జిల్లా అధ్యక్షులు పసుపులేటి కృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి మోహన్ రెడ్డి, గౌరవాధ్యక్షులు శ్రీమన్నారాయణ, కుటుంబ భరోసా ఇంచార్జ్ జానయ్య, ఉప కోశాధికారి శ్రీనివాస్, జోష్ణ, శోభ, నాగమణి, వనజ, కళ్యాణి, విజయలక్ష్మి, వాణి, లక్ష్మి, ఉష, నందిని, శారద, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో మధ్యాహ్న భోజన పథకం నాణ్యత నిర్వాహణ పై సర్వే

**పెన్ పహాడ్ మార్చ్ 10( ప్రజా జ్యోతి):**

మధ్యాహ్న భోజనం ప్రభావం నాణ్యత పై అధికారుల గూడెపుకుంట తండాలో కేంద్ర బృందం తనిఖీలు, రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకం ప్రభావం, నాణ్యత, నిర్వహణపై సెంటర్ ఫర్ ఎకనామిక్ అండ్ సోషల్ స్టడీస్ బృందాలు క్షేత్రస్థాయిలో పర్యటిస్తు న్నాయి. సూర్యపేట జిల్లాలో కేంద్ర ప్రభుత్వ ప్రతినిధి(ప్లానింగ్ విభాగం) రీసెర్చ్ ఆఫీసర్ సంపత్‌రావు ఆధ్వర్యంలోని బృందం పలు పాఠశాలలను సందర్శిస్తూ సర్వే చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎంపిక చేసిన 700 పాఠశాలలో 13బృందాల ఆధ్వర్యంలో సర్వే జరుగుతున్నది. ప్రతి జిల్లాలో అత్యల్పంగా 20 పాఠశాలలు, అత్యధికంగా 22 పాఠశాలలను ఎంపిక చేస్తున్నారు. సూర్యపేట జిల్లాలో 21 పాఠశాలల్లో సర్వే నిర్వహిస్తు న్నారు. అందులో భాగంగా మంగళవారం ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్ బి.నాగరాజు ఎం పి పి ఎస్ గూడెపుకుంట తండాలో పాఠశాలను సందర్శించడం జరిగింది.. ఇందులో భాగంగా ప్రధానోపాధ్యాయులు అల్లాడి సత్యనారాయణ తో మాట్లాడి విద్యార్థుల వివరాలు, భోజనం నాణ్యత, మెనూ ప్రకారం అమలు వంటి అంశాలపై వివరాలు సేకరించారు. విద్యార్థులు మధ్యాహ్న భోజనంచేసే సమయంలో తీసుకుంటున్న జాగ్రతలు, వంటశాల పరిశీలన, నిల్వ సౌకర్యాలు, అమలులో ఎదురౌతున్న సమస్యలపై అభిప్రాయాలు తెలుసుకున్నారు.తర్వాత విద్యార్థులతో మాట్లాడారు విద్యార్థులకు ప్రత్యేకంగా ప్రశ్నావళి అందజేసి వారి అభిప్రాయాలను రికార్డు చేశారు. భోజనం రుచి, నాణ్యత, పరిమాణం, పరిశుభ్రతతోపాటు భోజనం చేయకపోతే కారణాలు నమోదు చేశారు. పాఠశాల వంట తయారు చేయు వారి తో మాట్లాడి , మధ్యాహ్నభోజన పథకంపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు.



# గ్రామ సమస్యల పరిష్కారానికి ప్రజా పాలన

## సర్పంచ్ బల్గూరి స్నేహ దుర్గయ్య.

కోదాడ రూరల్ , మర్చి 10( ప్రజాజ్యోతి) :
గ్రామ సమస్యల పరిష్కారానికి ప్రజా పాలన కార్యక్రమం ఎంతో ఉపయోగకరమని గ్రామ సర్పంచ్ బల్గూరి స్నేహ దుర్గయ్య అన్నారు. మండల పరిధిలోని గణపవరం గ్రామ సర్పంచ్ బల్గూరి స్నేహ దుర్గయ్య ప్రజా పాలన కార్యక్రమానికి ఎంపీడీవో ఇసాక్ హుస్సేన్, ఎంపీఓ రాంబాబుని గ్రామానికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అధికారులతో కలిసి గ్రామంలో ఉన్న పలు ముఖ్యమైన పనులను పరిశీలించారు. త్వరలో జరగనున్న శ్రీ వర వర రంగనాయక స్వామి వారి కళ్యాణం మహోత్సవ కార్యక్రమానికి కావలసిన వాటర్ ఫెసిలిటీ,రవాణా సౌకర్యాలు, శాంతి భద్రతలు, హెల్త్ క్యాంప్, గురించి అధికారులను అభ్యర్థించడం జరిగింది. అదేవిధంగా గ్రామంలో ఉన్న నర్సరీ, హైస్కూల్, ప్రైమరీ స్కూల్‌ను సందర్శించి అక్కడి బోధనా విధానం 10వ తరగతి విద్యార్థుల పరీక్షల సిద్ధత గురించి టీచర్లను అడిగి తెలుసుకుని తగిన సూచనలు చేశారు. అలాగే విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని కూడా పరిశీలించారు. గ్రామంలోని వెటర్నరీ ఆసుపత్రి నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించి అక్కడి సేవల పరిస్థితిని తెలుసుకున్నారు. మహిళల సాధికారత కోసం గ్రామంలో ఎస్ హెచ్ జి పొదుపు సంఘాల మహిళల కోసం నిర్మించబడుతున్న మీటింగ్ హాల్ పనుల గురించి సర్పంచ్ బల్గూరి స్నేహ దుర్గయ్య అధికారులకు వివరించారు. తదుపరి గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో గ్రామంలో ఉన్న వివిధ సమస్యలు, అభివృద్ధి అవసరాలు, ప్రజల అవసరాల గురించి సర్పంచ్ బల్గూరి స్నేహ దుర్గయ్య అధికారులకు సమగ్రంగా వివరించి, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామ అభివృద్ధి ప్రజల సంక్షేమం కోసం గణపవరం గ్రామ పంచాయతీ నిరంతరం కృషి



చేస్తోంది. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి జీవిత రెడ్డి, ఏఎన్ఎం విజయలక్ష్మీ, జిపిఓ అన్నపూర్ణ, 9వ వార్డు మెంబర్ బండి చిన కోటయ్య, కాసాని శ్రీను, పోశం శ్రీను, కొండ ధనమూర్తి, బలుగూరి నాగస్వరప్, ఇర్ల నర్సిరెడ్డి, శ్యామకురి గురవయ్య, జంగం గాంధీ, అమరబోయిన లక్ష్మయ్య, పోశం కృష్ణయ్య, శెట్టి అప్పారావు,పిడమర్తి పుల్లయ్య గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి



**పెన్ పహాడ్ మార్చ్ 10( ప్రజా జ్యోతి):**

మండల పరిధిలో ధూపహాడ్ గ్రామ సర్పంచ్ నన్నెపంగా కమలమ్మ సైదులు మంగళవారం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం వంటకాలను పరిశీలించినారు, పాఠశాల తరగతుల గదులను , అంగన్వాడి కేంద్రాన్ని , ఆమె పరిశీలించినారు. ఈ సందర్భంగా సర్పంచ్ నన్నపంగా కమలమ్మ సైదులు మాట్లాడుతూ పాఠశాలలో పిల్లల విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలని పాఠశాల ఆవరణ ను శుభ్రం చేయాలని మధ్యాహ్న భోజనం ను మెనూ ప్రకారం వండుతున్నారో లేదో పరిశీలన చూశారు .వారానికి మూడు కోడిగుడ్లు, మూడు రోజులు జావా పెడుతున్నారా లేదా అని పిల్లలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఇటుకల నగేష్, నల్ల వాణి, మధ్యాహ్న భోజనం ఏజెన్సీ చెరుకుపల్లి ధనలక్ష్మి పాల్గొన్నారు.

# 99 రోజుల ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

**కోదాడ టౌన్,మార్చి10 ( ప్రజా జ్యోతి):**

99 రోజుల కార్యక్రమాన్ని అధికారులు ప్రజాప్రతినిధులు సంయుక్తంగా పనిచేస్తూ విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు ప్రజాపాలన- ప్రగతి ప్రణాళికలో భాగంగా మంగళవారం కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని 21 వార్డుల్లో నిర్వహించిన పరిశుభ్రత కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, మున్సిపల్ చైర్మన్ కుసుమ కుమారి, రెవెన్యూ డివిజనల్ అధికారి సూర్య నారాయణ, మున్సిపల్ కమిషనర్ రమాదేవి, వైస్ చైర్ పర్సన్ మల్లీశ్వరి, కౌన్సిలర్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ప్రతి ఇంటి నుండి తడి చెత్త, పొడి చెత్తలను వేరు చేసి మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు క్రమం తప్పకుండా ఇవ్వాలని ప్రజలకు సూచించారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు మున్సిపల్ సిబ్బందికి ప్రజలు సహకరించాలని ఆయన సూచించారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు వార్డుల్లో పర్యటించి కాలనీల్లో చెత్త తొలగింపు, డ్రైనేజీల శుభ్రపరచడం, రోడ్లను శుభ్రంగా ఉంచడం వంటి పారిశుధ్య కార్యక్రమాలను చేపట్టాలని తెలిపారు. పట్టణాన్ని పరిశుభ్రంగా మరియు అందంగా తీర్చిదిద్దేందుకు మున్సిపల్ అధికారులు, ప్రజా ప్రతినిధులు మరియు ప్రజలు కలిసి పనిచేయాలని అన్నారు. అనంతరం జిల్లా పరిషత్ గర్ల్స్ హై స్కూల్ కట్ట శ్రీ సాయి భవాని మెమోరియల్ బాలికల ఉన్నత పాఠశాల సందర్శించి కిచెన్ షెడ్డు, టాయిలెట్స్ వంటశాల, కంప్యూటర్ రూమ్, స్కూలుకు సంబంధించిన బిల్లులు ఆన్లైన్లో ఎలా చేస్తారు అని అడిగి తెలుసుకున్నారు 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ మంచి మార్కుల తెచ్చుకోవాలని, ప్రతి సబ్జెక్టులో నూటికి 70 శాతం మార్కులు రావాలని కలెక్టర్ కోరారు. విద్యార్థినులకు ఎగ్జామ్ కిట్టు పంపిణీ చేశారు. రెవెన్యూ డివిజన్ అధికారి, తహసిల్దార్ కార్యాలయంలను తనిఖీ చేసి పెండింగ్ ఫైల్స్ క్లియర్, త్రాగునీరు, విద్యా, వైద్యం పై వచ్చిన దరఖాస్తులు 10 రోజులలో క్లియర్ చేయాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ తహసిల్దార్ వాజిద్, ఎంఈఓ సలీం, ప్రధానోపాధ్యాయులు సుశీల భాయ్, కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కటకం రాములు కుటుంబానికి పరామర్శ



**ఆలేరు మార్చి 10 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు కటకం మల్లేష్ తండ్రి రాములు ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి మంగళవారం పరామర్శించి మనోధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ శంకరయ్య ,పట్టణ అధ్యక్షులు మల్లేష్, వాడు కౌన్సిలర్ పాకాల మౌనిక హరీష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు

# రథోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే:రవీంద్ర కుమార్



చింతపల్లి మార్చి 10 (ప్రజాజ్యోతి)చింతపల్లి మండలం తీదేడు గ్రామంలో ఘనంగా నిర్వస్తున్న శ్రీశ్రీశ్రీ భవాని రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు బిఆర్ఎస్ పార్టీ దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ నాయక్ హాజరయ్యి రథోత్సవలో కార్యక్రమంలో పాల్గొననున్నారు.అనంతరం దేవాలయంలో మాజీ ఎమ్మెల్యేతో కలిసి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి స్థానికి సర్పంచి ఉలపాల స్వప్న శేఖర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా ఘనంగా బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్న ప్రతిఒక్కరికి అభినందనలు తెలిపారు.చుట్టుపక్కల ఉన్న ప్రజలపై భవాని రామలింగేశ్వర స్వామి ఆశీస్సులు ఉండాలని ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు భీల్యా నాయక్,కంకణాల వెంకట్ రెడ్డి,స్థానిక సర్పంచి ఉలపాల స్వప్న శేఖర్ రెడ్డి మండల పార్టీ నాయకులు,కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

### అంగన్వాడీ టీచర్లకు చీరలు పంపిణీ -- మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్న

మోత్కూర్ మార్చి 10 (ప్రజాజ్యోతి)
యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపల్ పరిధిలోని అంగడివాడి కేంద్రం--1లో మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని అంగన్వాడీ టీచర్లకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మోత్కూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్న అంగన్వాడీ టీచర్లకు చీరలు అందజేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో ముఖ్యమని, చిన్నారుల సంరక్షణ, పోషణలో అంగన్వాడీ టీచర్లు చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పశువులకు ఉచిత గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు



నాంపల్లి,మార్చి,10(ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పశు వైద్య మరియు పశుసంవర్ధక శాఖ ఆదేశానుసారం మార్చి10 నుండి ఏప్రిల్ 09 వరకు నాంపల్లి మండలంలో 32 గ్రామాల్లో 8వ విడత పశువులకు ఉచిత గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల పశు వైద్యాధికారి మదన్ మోహన్ మంగళవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులందరూ ఈ టీకాలు తమ పశువులకు తప్పకుండా వేయించాలి. రైతులు, గ్రామపెద్దలు, మా సిబ్బందికి సహకరించి టీకాల కార్యక్రమం విజయవంతం చేయాలని మండల పశువైద్య అధికారి కోరారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## విద్యార్థులు క్రీడారంగంలో రాణించాలి



**గరిడేపల్లి,మార్చి 10(ప్రజా జ్యోతి):**

విద్యార్థులు చదువుతోపాటు క్రీడారంగంలో రాణించాలని నేరేడుచర్ల లైన్స్ క్లబ్ అధ్యక్షుడు గుండ్రెడ్డి సైదిరెడ్డి అన్నారు. మంగళ వారం మండల పరిధిలోని కీతవారిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పీఎంజేఎఫ్ ఏదుల అంజిరెడ్డి ఆర్థిక సహకారంతో ఆరువేల విలువ గల క్రీడా సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో క్రీడారంగంలో రాణించేందుకు క్రీడా సామాగ్రిని పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ముప్పాల సువర్ణ,డిస్టిక్ చైర్పర్సన్ చల్లా ప్రభాకర్ రెడ్డి,జిలకర రామస్వామి,కందిబండ శ్రీనివాస్, బాల వెంకటేశ్వర్లు,గంధం శావయ్య పాల్గొన్నారు.

## పద్మావతి కాలనీలో 100 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం

మోత్కూర్ మార్చి 10 (ప్రజాజ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని పద్మావతి కాలనీలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి ఏర్పాటు చేసిన 100 కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌ను మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీ గడ్డం స్వప్న సోమా నర్సయ్య, వార్డు కౌన్సిలర్ మెంట రమణ నగేష్ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీలో విద్యుత్ సరఫరా సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు ఈ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దీని ద్వారా కాలనీ ప్రజలకు మెరుగైన విద్యుత్ సరఫరా అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కరెంట్ ఏఈ ప్రభాకర్, లైన్‌మెన్ జన్‌రెడ్డి, విద్యుత్ శాఖ అధికారులు, కాలనీ వాసులు పాల్గొని హర్షం వ్యక్తం చేశారు



# 55 వ జాతీయ భద్రతా వారోత్సవాల ముగింపు ఉత్సవాలలో డెక్కన్ సిమెంట్స్ కర్మాగారం

**పాలకవీడు, మర్చి 10(ప్రజా జ్యోతి ):**

సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలం భవానిపురం సున్నపురాయి గని డెక్కన్ సిమెంట్స్ లిమిటెడ్ కర్మాగారం లో 55 వ జాతీయ భద్రతా వారోత్సవాల ముగింపు ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. మంగళ వారం నాడు, డెక్కన్ సిమెంట్స్ లిమిటెడ్ సంస్థ చీఫ్ జనరల్ మేనేజర్ (పిడిఏ ) ఎస్ .నాగమల్లేశ్వర రావ్, సేఫ్టీ కమిటి జనరల్ సెక్రటరి పి.యస్.రావ్ లు కంపెని కార్మికులు, స్టాఫ్, సెక్యూరిటి సిబ్బందితో కలిసి మరొక మారు జాతీయ గీతాలాపన, భద్రతా శపథం చేసి వారోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సంస్థ చీఫ్ జనరల్ మేనజర్ ఎస్.నాగ మల్లేశ్వర రావ్ మాట్లాడుతూ ఈ సంవత్సరపు జాతీయ భద్రతా నినాదం అయిన భద్రతను పెంపొందించటానికి ప్రజలను నిమగ్నం చేయండి. విద్యావంతులుగా మార్చి శక్తివంతులను చేయండి అనే నినాదం గురించి మరొక మారు విపులంగా వివరిస్తూ భద్రత గురించి అవగాహన కలిగివుండటం ద్వారా నిర్వహణ లోపాలు తలెత్తి ప్రమాదాలు జరుగకుండా, ఆకస్మిక ప్రమాదాల బారిన పడకుండా మనం ఎప్పుడూ జాగ్రత్తగా ఉండేలా, అందరి భాగస్వామ్యంతో పని చేయాలని తెలిపారు. 2026 వ సంవత్సరానికి గాను




భారత ప్రభుత్వ జాతీయ భద్రతా సమాఖ్య ఆధ్వర్వం లో నిర్వహించిన వివిధ పోటీలలో పాల్గొని రాష్ట్ర స్థాయిలో బహుమతులు సాధించి విశిష్టమైన గుర్తింపును డెక్కన్ సిమెంట్స్ లిమిటెడ్ సాధించిందని, ఇటువంటి ఉన్నత పురస్కారం అందరి సమిష్టి కృషి వల్లనే సాధ్య పడిందని తెలియచేస్తూ కార్మికులందరికీ తమ శుభాకాంక్షలు తెలియచేయగా., 55 వ జాతీయ భద్రతా వారోత్సవాల ముగింపు కార్యక్రమం లో పాల్గొన్న అందరికి డెక్కన్ సిమెంట్స్ లిమిటెడ్ యాజమాన్యం వారి తరపున స్వీట్లు అందచేసారు.

# దళితుడిపై దాడి ఘటనపై ఎమ్మార్పీఎస్ ఆగ్రహం

**భూదాన్ పోచంపల్లి, మార్చ్ 10 (ప్రజాజ్యోతి)**

మండలంలోని కప్రాయపల్లి గ్రామంలో దళితుడిపై జరిగిన దాడి ఘటనను ఖండిస్తూ ఎమ్మార్పీఎస్ నాయకులు సోమవారం పోచంపల్లి పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు దుబ్బ రామకృష్ణ మాదిగ నేతృత్వంలో నాయకులు ఎస్ఐ కె. లైలాను కలిసి ఫిర్యాదు చేశారు. కప్రాయపల్లి గ్రామానికి చెందిన ఎస్సీ మాదిగ వంశి అనే వ్యక్తిపై కొంతమంది బీసీ నాయకులు దాడి చేసి దుర్భాషలాడినట్లు తెలిపారు. ఈ ఘటనపై డీఎస్పీ స్థాయిలో దర్యాప్తు జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుని రిమాండ్‌కు పంపాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం మండల కేంద్రంలో సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమె ఆశయాలను



కొనసాగిస్తామని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సహకారదర్శి ఇటుకల దేవేందర్ మాదిగ, రాష్ట్ర నాయకుడు కోట ఉపేందర్, మండల అధ్యక్షుడు పాముకుంట్ల బసవయ్య, టౌన్ అధ్యక్షుడు పోతగల్ల శ్రీను, పోచంపల్లి కౌన్సిలర్ చక్రపాణి, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కుక్క స్వామి, మాజీ సర్పంచ్ యాకరి నరసింహారావు, కొమ్ము లక్ష్మణ్, వెంకటేష్, కుక్క కుమార్, రాకేష్, కుక్క బాలస్వామి, పోతగల్ల లింగస్వామి, మీసాల నరేష్, భాస్కర్, కొండమడుగు నరసింహ, పెరుమల్ల భాస్కర్, సాయికృష్ణ, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# పెద్దగూడెం పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు

భూదాన్ పోచంపల్లి, మార్చ్ 10 (ప్రజాజ్యోతి)

మండలంలోని పెద్దగూడెం గ్రామానికి చెందిన ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు ఘనంగా వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జె.వై. దానయ్య మాట్లాడుతూ విద్యార్థులు



క్రమశిక్షణ, నిబద్ధత, పట్టుదలతో చదువుకుని ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. పూర్వ విద్యార్థులు పదో తరగతి విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్‌లు బహుకరించగా, ఉపాధ్యాయులు కలాలు, స్కేల్స్ తదితర సామాగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పక్కిరు నర్సిరెడ్డి, సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, జమున, సునీత, ఉపాధ్యాయులు వెంకటరెడ్డి, మణిపాల్ రెడ్డి, లచ్చిమల్ల వెంకన్న, సరిత కుమారి, నాగార్జున రెడ్డి, తండు శ్రీనివాస్, మాస కల్పన, విద్యార్థులు పాల్గొన్నారు.

# పొచంపల్లి ఆశ కార్యకర్తల నిరసన... పారితోషకాల కోసం బైకాట్

**భూదాన్ పొచంపల్లి, 10 మార్చ్ (ప్రజాజ్యోతి):**

మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో పని చేసే ఆశ కార్యకర్తలు, గత రెండు నెలలుగా వారి పారితోషకాలు అందకపోవడంతో సోమవారం ఆశ డే కార్యక్రమాన్ని బైకాట్ చేశారు. కార్యకర్తలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు నిరసన ప్రదర్శన నిర్వహించి, ప్రతి నెల 1వ తారీఖ్‌కు పారితోషకాలు నిరంతరం చెల్లించాలి. గత రెండు నేలల పెండింగ్ పారితోషకాలను వెంటనే చెల్లించాలన్నారు. వెంటనే సమస్య పరిష్కారం కాదంటే భవిష్యత్తులో మరింత కఠినమైన నిరసనలు చేపెడతాం" అని వారు హెచ్చరించారు.



# ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించిన మెగా హెల్త్ క్యాంపు

గరిడేపల్లి,మార్చి 10(ప్రజా జ్యోతి):



మెగా హెల్త్ క్యాంపులో ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించారు. మంగళవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో 99 రోజులు ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మేకపోతుల వెంకటమ్మ,చంద్రయ్య మాట్లాడు తూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తూ అనేక సంక్షేమ కార్యక్రమాల ను అమలు చేస్తున్నదని తెలిపారు గ్రామీణ ప్రాంతాలలో కూడా నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఇటువంటి మెగా హెల్త్ క్యాంపులను నిర్వహించడం అభినందనీయమ ని అన్నారు.ప్రత్యేక నిపుణుల వైద్య బృందం నిర్వహించిన శిబిరంలో అన్ని రకాల పరీక్షలు చేసి,అవసరమైన వారికి ఉచిత మందులు పంపిణీ చేశారని,ప్రతి సంఘబంధం మహిళా సభ్యులకూ సేవలు అందించబడ్డాయి అని తెలిపారు.డాక్టర్ నరేష్ మాట్లాడుతూ ప్రత్యేక వైద్య శిబిరంలో జనరల్ మెడిసిన్,స్త్రీల వైద్యం,పిల్లల వైద్యం,కంటి,దంత, ఆర్థోపెడిక్ నిపుణులతో కూడిన బృందం పాల్గొని మొత్తం 278 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు.ప్రతి ఒక్కరి నుండి రక్త నమూనాలు సేకరించి టీఎచ్ ల్యాబ్‌కు పరీక్షల కోసం పంపించమని అన్నారు. డాక్టర్స్ ఆయేషా,యశ్వంత్, అరుణ్ నాయక్,నిఖిల్, షాలిని, హరిప్రియ ఆధ్వర్యంలో ప్రజలకు ఉచితంగా మందుల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ స్రవంతి,సిహెచ్ఓ తీగల నరసింహ, ఎంఎల్హెచ్పిలు సుష్మ,సంతోష్ కుమార్,అశోక్,సాయి కుమార్, ఉపసర్పంచ్ మాతంగి సంజీవ, కార్యదర్శి జి.నాగేశ్వరరావు పాల్గొన్నారు.సూపర్వైజర్లు అంజయ్య గౌడ్,వెంకటరమణ, స్టాఫ్ నర్స్ యశోద,ఏఎన్ఎం లు కవిత,అంజలి,రేణుక,సరస్వతి మరియు ఆశా కార్యకర్తలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని సేవలు అందించారు.

# దేశ్‌ముఖిలో గురుకుల విద్యార్థినుల 'కన్ఫ్లూయన్స్--2026' - కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. శ్రీలత

భూదాన్ పోచంపల్లి, మార్చ్ 10 (ప్రజాజ్యోతి)



తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల సైనిక శిక్షణ మహిళా డిగ్రీ కళాశాల భువనగిరి ఆధ్వర్యంలో "కన్ఫ్లూయన్స్--2026" పేరుతో మూడు రోజుల మహత్తర కార్యక్రమం ఈ నెల 11 నుంచి 13 వరకు భూదాన్ పోచంపల్లి మండలంలోని దేశ్‌ముఖి ప్రాంగణంలో నిర్వహించనున్నారు. ఇప్పటివరకు ఘట్‌కేసర్ సమీపంలోని క్యాంపస్‌లో కొనసాగుతున్న ఈ కళాశాలను దేశ్‌ముఖి ప్రాంతానికి మార్చుతున్న నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. శ్రీలత తెలిపారు. రాష్ట్రంలోని 30 సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలల నుంచి ప్రతి కళాశాల నుంచి సుమారు 50 మంది విద్యార్థినులు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు. అధికారులు, విద్యార్థులు కలిపి దాదాపు 1600 మంది పాల్గొని ప్రాంగణాన్ని కళకళలాడించనున్నారు. మూడు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో క్రీడా పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు, వివిధ అంశాల్లో ప్రతిభా పోటీలు నిర్వహించన ున్నారు. విజేతలకు బహుమతులు అందజేయనున్నారు. ఈ కార్యక్రమాలకు రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ విశ్వవిద్యాలయాల ఉపకులపతులు, రిజిస్ట్రార్లు, ఐఏఎస్ అధికారులు తదితర ప్రముఖులు హాజరుకానున్నారని ఆమె తెలిపారు.

# మహిళా విద్యాభివృద్ధికి సావిత్రిబాయి పూలే చేసిన సేవలు అమోఘం

నాంపల్లి,మార్చి,10(ప్రజా జ్యోతి):మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో స్వేరో స్టూడెంట్స్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం భారతదేశపు మొదటి మహిళా ఉపాధ్యాయురాలు, గొప్ప సంఘ సంస్కర్త, స్త్రీల విద్యాభివృద్ధి హక్కుల కోసం కృషి చేసిన మహిళ ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్త్రీ విద్య, సామాజిక సమానత్వం కోసం కృషిచేసిన ఆమె సేవలను గుర్తు చేసుకుంటూ, ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సమాజంలో అనేక తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొని బాలికల కోసం పాఠశాలలు ప్రారంభించిన తొలితరం మహిళా ఉపాధ్యాయురాలు, కుల వ్యవస్థ, లింగ వివక్షకు వ్యతిరేకంగా పోరాడారు. చదువుకోకపోతే జ్ఞానం నశిస్తుంది. అని నమ్మి పీడత వర్గాల విద్య కోసం తన జీవితాన్ని అంకితం చేశారని తెలిపారు. సామాజిక సంస్కరణల దారిలో వెలుగునిచ్చిన మార్గదర్శి.. సమాజంలో అసమానతల మీద అలుపెరగని పోరాటం చేసి మహిళా హక్కుల కోసం విశేష కృషి చేసిన సావిత్రిబాయి పూలే. సమాజానికి ఆమె చేసిన సేవలు అమోఘం..అని స్మరించుకున్నారు. ఆమె 1897లో పూణేలో ప్లేగు మహమ్మారి విజృంభించినప్పుడు, స్వయంగా రోగులకు చికిత్స అందిస్తూ, ఆ వ్యాధి సోకి మృతి చెందారు. ఈ కార్యక్రమంలో స్వేరో స్టూడెంట్స్ యూనియన్ ఆకులపల్లి నరేష్, ఉద్యోగస్తులు గాదెపాక రామచంద్రం, వేలాద్రి, గ్రామ పెద్దలు రమేష్, శేఖర్, యువత ప్రశాంత్, జగన్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# పెండింగ్ లో ఉన్న భూసేకరణ పనులను పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్



నల్గొండ మార్చి 10 (ప్రజా జ్యోతి ప్రతినిధి): ప్రాజెక్టుల వారీగా ప్రాధాన్యత క్రమంలో పెండింగ్ లో ఉన్న భూసేకరణ పనులను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ రెవెన్యూ, ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం అయన జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రాజెక్టుల భూసేకరణ పై ఆర్డీవోలు, ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆయా ప్రాజెక్టుల కింద పెండింగ్ లో ఉన్న భూసేకరణకు సంబంధించిన బిల్లులన్నిటిని క్లియర్ చేసేందుకు సిద్ధంగా ఉన్నందున రెవెన్యూ, ఇంజనీరింగ్ అధికారులు ఆయా ప్రాజెక్టుల కింద పెండింగ్ లో ఉన్న భూ సేకరణ పనులు ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని చెప్పారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ఆర్డీవోలు అశోక్ రెడ్డి, రమణారెడ్డి, శ్రీదేవి, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# పిసిసి డెలిగేట్ లక్ష్మీనారాయణ రెడ్డిని పరమార్శ .. రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి

కోదాడ టౌన్, మార్చి10 (ప్రజా జ్యోతి):

కోదాడ,టీపీసీసీ డెలిగేట్ మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డిని మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యే కీర్తిశేషులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి కుమారుడు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి పరామర్శించారు. ఇటీవల మోకాలు శస్త్రచికిత్స చేయించుకొని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న లక్ష్మీనారాయణ రెడ్డిని సర్వోత్తమ్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి, వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సర్వోత్తమ్ రెడ్డి మాట్లాడుతూ, లక్ష్మీనారాయణ రెడ్డి పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేశారని, వారు త్వరగా కోలుకుని తిరిగి ప్రజా సేవలో చురుగ్గా పాల్గొనాలని ఆకాంక్షించారు. ఆపరేషన్ అనంతరం వైద్యులు సూచించిన జాగ్రత్తలు పాటిస్తూ తగిన విశ్రాంతి తీసుకోవాలని వారు కోరారు. ఈ పరామర్శలో జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఎలిమినేటి అభినయ్, కాంగ్రెస్ నాయకులు కందుల కోటేశ్వరరావు, గంధం యాదగిరి, దావెల్, తదితరులు పాల్గొన్నారు. లక్ష్మీనారాయణ రెడ్డి ఆరోగ్య పరిస్థితి మెరుగుపడుతున్నందుకు వారు సంతోషం వ్యక్తం చేస్తూ, ఆయన త్వరగా సంపూర్ణ ఆరోగ్యవంతులు కావాలని ఆకాంక్షించారు.



# కొనసాగుతున్న కెఎన్ఎం డి సి ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం

మిర్యాలగూడ,మార్చి 10, ( ప్రజాజ్యోతి ):

మిర్యాలగూడ కెఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్




యూనిట్ 1, 2 ఆధ్వర్యంలో శీతాకాల ప్రత్యేక శిబిరం నాలుగో రోజు మంగళవారం మిర్యాలగూడ మండలం గూడూరు, కృష్ణాపురం గ్రామాలలో కొనసాగింది. ప్లాస్టిక్ వ్యర్థాల సేకరణ పరిశుభ్రత చర్యల ప్రోగ్రామ్ నిర్వహించారు. కృష్ణాపురం కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి ఎల్.శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థి దశలోనే గ్రామ అభివృద్ధిలో ఎన్ఎస్ఎస్ ద్వారా విద్యార్థులు సేవా దృక్పథాన్ని అలవర్చుకొని గ్రామ అభివృద్ధిలో భాగస్వామ్యం కావటంఅభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ భీమర్జున్ రెడ్డి, నాగరాజు, డాక్టర్ రవీందర్, ప్రవీణ్ రెడ్డి, శివకృష్ణ, వీరబాబు, శ్రీను, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్స్ ఎస్.శ్రీనివాసరావు, డాక్టర్ ఆర్.స్వప్న, కళాశాల అధ్యాపక,అధ్యాపకేతరులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# ఇర్కిగూడంలో ఇండియా సిమెంట్స్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం






**దామరచర్ల, మార్చి 10,( ప్రజాజ్యోతి ):**

దామరచర్లమండలంలోని ఇర్కిగూడంలో గ్రామంలో మంగళవారం ఇండియా సిమెంట్( అల్ట్రాటెక్ సిమెంట్ )గ్రూప్స ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు.ఈ వైద్య శిబిరాన్ని ఎమ్మెల్సీ శంకర్ నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ అంజిరెడ్డి రివర్ హాస్పటల్ వైద్యులు శిబిరానికి హాజరైన ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ప్లాంట్ హెడ్ మహేష్, హెచ్ఆర్ హెడ్ నాగరాజు, డాక్టర్ దస్తగిరి, రవికుమార్, శ్రీనుబాబు సర్పంచ్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడులో సాగు, త్రాగునీటి గోస తీరాలి - ఇ ఎల్ వి ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్

**చండూరు మార్చి 10(ప్రజా జ్యోతి)**

మునుగోడు నియోజకవర్గంతో పాటు నల్గొండ జిల్లాలో దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న సాగు, త్రాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు రాజకీయాలకు అతీతంగా అందరూ ఏకం కావాలని ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్ అన్నారు . తెలంగాణ రిటైర్డ్ ఇంజనీర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి మంగళవారం ఇ ఎల్ వి భాస్కర్ తో కలిసి మునుగోడులో నెలకొన్న సాగునీటి, త్రాగు నీటి సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ఇ ఎల్ వి భాస్కర్ మాట్లాడుతూ దశబ్దాలుగా పెండింగ్ లో ఉన్న డిండి ఎత్తిపోతల పథకం కృష్ణారాంపల్లి, శివన్నగూడెం ప్రాజెక్టు ల నిర్మాణం తక్షణమే పూర్తి చేయాలనీ డిమాండ్ చేశారు. వీటిపై అన్ని పార్టీల నాయకులు, ప్రజా సంఘాల తో కలిసి పోరాటానికి సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. మునుగోడు ప్రాంతంలో భూగర్భ జలాలు ఫ్లోరైడ్ తో నిండి ఉన్నాయని, దీనివల్ల ప్రజలు తీవ్రమైన ఆరోగ్య సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నీటి వనరులు లేక రైతులు పంటలు పండించలేక, పండించినా గిట్టుబాటు కాక ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారని వారు పేర్కొన్నారు. ఫ్లోరైడ్ నీటితో పండించే పంటలు ఆరోగ్యానికి ప్రమాదకరమని హెచ్చరించారు.



# పరిగెత్తుతూ.. చేయి చేయి కలిపి మానవహారంగా ఏర్పడి చెత్త పై అవగాహన కల్పించిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు పట్టణంలో ఉత్సాహంగా 2కె రన్







**మిర్యాలగూడ, మార్చి 10,( ప్రజాజ్యోతి ):**

చెత్త రహిత మిర్యాలగూడ కోసం వీధుల వెంట పరిగెడుతూ.. చేయి చేయి కలుపుతూ మానవహారంగా ఏర్పడి పట్టణ ప్రజలకు అవగాహన కల్పించారు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్), ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, అధికారులు, ప్రజాప్రతినిధులు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా మిర్యాలగూడ మున్సిపాలిటీ కమిషనర్ జి.శ్రీనివాస్, చైర్ పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ ల ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలో 2కె రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్యే బిఎల్ఆర్ జెండా ఊపి 2 కె రన్ ను జెండా ఊపి ప్రారంభించి, పాల్గొన్నారు. రాజీవ్ చౌక్ నుండి హనుమాన్ పేట ఫ్లైఓవర్ వరకు 2 కె రన్ కొనసాగింది. అనంతరం ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలతో కలిసి మానవహారంగా ఏర్పడి శుభ్రమైన పారిశుద్ధ్యం పై నినదించారు. చెత్త రహిత మిర్యాలగూడ కోసం, మిర్యాలగూడని సుందర నగరంగా తీర్చిదిద్దేందుకు పట్టణ ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు. పచ్చదనాన్ని పెంపొందించి, పరిసరాల పరిశుభ్రతను కాపాడటమే లక్ష్యమని అన్నారు. వచ్చే రెండేళ్లలో మిర్యాలగూడ పట్టణాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్, తహసిల్దార్ పి.శ్రీనివాస్, డి ఇ వెంకన్న , సానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది, పల సంఘాల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# పదవ విద్యార్థుల వీడ్కోలు సమావేశం

**చండూరు మార్చి 10 (ప్రజా జ్యోతి)**

చండూరు ఉన్నత పాఠశాలలో మంగళవారం పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కె. కోటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి పూర్తి స్థాయిలో కృషిచేసినట్లయితే... ఉత్తమ ఫలితాలు వస్తాయని చెప్పారు, మండల విద్యాధికారి ఊటుకూరి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల శ్రమకు పదవ తరగతి ఫలితాలు గీటురాయిగా నిలుస్తాయని అన్నారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి, కానుకలు అందజేసి పదవ తరగతి విద్యార్థులకు, 9వ తరగతి




విద్యార్థులు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో విజయలక్ష్మి, బి. సైదులు, సతీశ్, గిరి, జి కరుణాకర్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు...

# ఎస్సారెస్పీ నీటిని విడుదల చేయాలంటూ నిరసన.

**నాగారం,మర్చి 10 ప్రజా జ్యోతి.**

నాగారం మండల కేంద్రంలోని సూర్యాపేట-జనగామ జాతీయ రహదారిపై రైతులు నిరసన వ్యక్తం చేశారు. ఎస్సారెస్పీ కాల్వపై ప్రధానంగా వ్యవసాయ సాగు చేస్తున్న వరి పొట్ట దశకు వచ్చి పంట పొలాలు మొత్తం ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఎస్సారెస్పీ నీటిని విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మల్యాల అశోక్, వడ్లకొండ వెంకన్న,నరాల మల్లయ్య, కేశగాని అంజయ్య, బెల్లి నరేశ్ శ్రీకాంత్, బొంగు సతీష్,జటంగి జాన్, కడారి వినయ్,పురుషోత్తం, లింగాల మల్లయ్య, అంజయ్య,బొంగు రమేష్, శ్రీను,లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.



# కోదాడ పట్టణ ప్రక్షాళనపై కలెక్టర్ ఫోకస్:

### 21వ వార్డులో తేజస్ నందలాల్ పవార్ సుడిగాలి పర్యటన

### ఎర్రకుంట వాగు ఆక్రమణలపై కలెక్టర్ సీరియస్..

### పూడికతో నిండిన బ్రిడ్జిలను చూసి అధికారులపై ఆగ్రహం

### ఖాళీ ప్లాట్లలో చెత్త వేస్తే భారీ జరిమానాలు..

### మున్సిపల్ అధికారులకు కలెక్టర్ కీలక ఆదేశాలు

**కోదాడ రూరల్, మార్చి 10 ( ప్రజాజ్యోతి ):**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" అమలును పర్యవేక్షించేందుకు సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మంగళవారం కోదాడ పట్టణంలో విస్తృతంగా పర్యటించారు. ముఖ్యంగా పట్టణంలోని 21వ వార్డు పరిధిలోని శ్రీమన్నారాయణ కాలనీలో ఉదయం 10 గంటల నుండి



11 గంటల వరకు కలెక్టర్ నిర్వహించిన సుడిగాలి పర్యటన అధికార యంత్రాంగంలో వణుకు పుట్టించగా, ప్రజల్లో హర్షం నింపింది. సామాన్య ప్రజల మధ్యకు నేరుగా వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్‌ను చూసి స్థానికులు ఆశ్చర్యానికి గురయ్యారు. అడుగడుగునా తనిఖీ,అధికారులకు చురకలు,

కాలనీలో పర్యటిస్తున్న సమయంలో వీధుల వెంబడి ఉన్న ఖాళీ ప్లాట్లలో పేరుకుపోయిన చెత్తాచెదారం, పిచ్చిమొక్కలను చూసి కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. పట్టణ పారిశుధ్యం పట్ల మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యాన్ని ప్రశ్నించారు. "ఖాళీ ప్లాట్ల యజమానులకు నోటీసులు ఎందుకు ఇవ్వడం లేదు? చెత్త వేస్తున్న వారిపై చర్యలు ఏవి?" అని మున్సిపల్ కమిషనర్‌ను నిలదీశారు. తక్షణమే ఖాళీ ప్లాట్ల యజమానులను గుర్తించి నోటీసులు జారీ చేయాలని, నిబంధనలు ఉల్లంఘించే వారికి భారీగా పెనాల్టీలు విధించాలని మౌఖికంగా ఆదేశించారు. ప్రతి వార్డులో కౌన్సిలర్ల సహకారంతో పెండింగ్ సమస్యలను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని సూచించారు.

ఎర్రకుంట వాగు – శాశ్వత పరిష్కారం వైపు అడుగులు వెయ్యాలి,కోదాడ పట్టణాన్ని గత ఏడాదిన్నర కాలంగా ముంచెత్తుతున్న ఎర్రకుంట వాగు దుస్థితిని కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధతో పరిశీలించారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త, బహుజన వేదిక రాష్ట్ర కన్వీనర్ కస్తూరి రాములు కలెక్టర్‌కు వాగు ఆక్రమణల గురించి, ప్రవాహ మార్గంలో ఉన్న అడ్డంకుల గురించి క్షుణ్ణంగా వివరించారు. హుజూర్నగర్ రోడ్డులోని యాపిల్ హాస్పిటల్ సమీపంలో ఉన్న పాత



బ్రిడ్జిని పరిశీలించిన కలెక్టర్, బ్రిడ్జి కింది రంధ్రాలు మట్టి మరియు చెత్తతో పూర్తిగా పూడికపోయి ఉండటం చూసి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. నీటి ప్రవాహానికి దారి లేకపోవడం వల్లే కాలనీలు మునుగుతున్నాయని గుర్తించిన ఆయన, వేసవిలోనే వాగు పూడికతీత పనులు పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు.

సామాజిక కార్యకర్త కస్తూరి రాములు మాట్లాడుతూ, గతంలో ఎర్రకుంట వాగు ఉప్పొంగడం వల్ల కోదాడలో సంభవించిన ప్రాణ, ఆస్తి నష్టాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. కేవలం పూడికతీతతోనే సరిపెట్టకుండా, వాగు ఇరువైపులా పటిష్టమైన రక్షణ గోడలు నిర్మించాలని, ప్రవాహానికి అడ్డుగా ఉన్న ఆక్రమణలను నిర్దాక్షిణ్యంగా తొలగించాలని కోరారు. అలాగే వాగుపై అవసరమైన చోట్ల నూతన బ్రిడ్జిల నిర్మాణం చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం వార్డు కౌన్సిలర్ కట్టెబోయిన జ్యోతి శ్రీనివాస యాదవ్‌తో కలిసి వార్డు సమస్యలపై వినతిపత్రం అందజేశారు.కలెక్టర్ పర్యటనలో మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు, వైస్ చైర్మన్ డి. మల్లీశ్వరి, వార్డు కౌన్సిలర్ తోట జ్యోతి శ్రీనివాసరావు, ఆర్డీవో సూర్యనారాయణ, కమిషనర్ రమాదేవి పాల్గొన్నారు. వీరితో పాటు అడ్వకేట్ పగడాల రామచంద్రారెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయులు బొడ్డు వీరయ్య, పొట్ట జగన్మోహన్రావు, అత్తలూరి ప్రసాద్, ప్రతాపరెడ్డి, చామర్తి బ్రహ్మం, గంగిరెడ్డి వెంకటరెడ్డి, గంగిరెడ్డి రాకేష్ రెడ్డి మరియు పలువురు కాలనీ వాసులు, అధికారులు పాల్గొన్నారు.



# లక్షల గొంతుకల పోరాటం.. 15 ఏళ్ల కిందటి ఉద్యమ ఘట్టం:

### మిలియన్ మార్చ్‌ను స్మరించుకున్న కేటీఆర్

### తెలంగాణ ఉద్యమంలో అదొక కీలక ఘట్టమని వెల్లడి

### నిర్బంధాలు ఉద్యమకారుల స్ఫూర్తిని ఆపలేకపోయాయని వ్యాఖ్య

### ట్యాంక్‌బండ్‌పై లక్షల గొంతుకలు గర్జించాయని పోస్టులో పేర్కొన్న కేటీఆర్

**హైదరాబాద్,**

తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలక ఘట్టమైన 'మిలియన్ మార్చ్'కు నేటితో 15 సంవత్సరాలు పూర్తయ్యాయి. ఈ చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకుని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఆనాటి ఉద్యమ స్ఫూర్తిని గుర్తుచేసుకున్నారు. తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగసేలా చేసిన అద్భుత పోరాట రూపాల్లో ఇదొకటని ఆయన పేర్కొన్నారు.ఆయన 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ.. 2011 మార్చి 10న జరిగిన మిలియన్ మార్చ్‌ను స్మరించుకున్నారు. "స్వరాష్ట్ర సాధన కోసం ట్యాంక్‌బండ్‌పై యావత్ తెలంగాణ ప్రజలు ఏకమై గర్జించి నేటికి 15 ఏళ్లు. నిర్బంధాలు, దిగ్బంధాలు, అడ్డంకులు, బ్యారికేడ్లు, ఇనుపకంచెలు ఏవీ తెలంగాణ ఉద్యమకారుల స్ఫూర్తిని దెబ్బతీయలేకపోయాయి" అని కేటీఆర్ తన పోస్టులో రాసుకొచ్చారు. స్వరాష్ట్రం కోసం లక్షల గొంతుకలు ట్యాంక్‌బండ్‌పై ఏకమై నినదించిన అద్భుత పోరాటానికి నేటితో 15 ఏళ్లు పూర్తయ్యాయని తెలిపారు.ఈ సందర్భంగా కేటీఆర్ తన పోస్టుకు ఆనాటి మిలియన్ మార్చ్‌కు సంబంధించిన కొన్ని ఫొటోలను జతచేశారు. "తెలంగాణ అమరవీరులకు జోహార్లు, జై తెలంగాణ" అంటూ తన పోస్టులో రాసుకొచ్చారు.

# నన్ను ఒక ఉగ్రవాదిలా అరెస్ట్ చేశారు: కవిత

### వెలుగుమట్ల భూదాన్ భూముల బాధితుల పక్షాన నిలబడ్డ తనను అరెస్ట్ చేశారన్న కవిత

### అర్ధరాత్రి అరెస్ట్ చేసి హైదరాబాద్‌కు తరలించడంపై ఆగ్రహం

### ఇళ్లను కూల్చివేసిన చోటే కొత్త ఇళ్లను నిర్మించి ఇవ్వాలని డిమాండ్

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ఖమ్మం జిల్లా వెలుగుమట్ల భూదాన్ భూముల బాధితుల పక్షాన నిలబడి ప్రభుత్వంపై యుద్ధం ప్రకటించారు. నిరాహార దీక్షకు దిగిన తనను పోలీసులు అర్ధరాత్రి అరెస్ట్ చేసి హైదరాబాద్‌కు తరలించడంపై ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం పేదల కోసం గళమెత్తిన తనను ఒక ఉగ్రవాదిలా భావించి అరెస్ట్ చేశారని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేదల పట్ల కనికరం లేకుండా వ్యవహరిస్తోందని ఆమె మండిపడ్డారు. హైదరాబాద్‌లోని జాగృతి కార్యాలయంలో మీడియా ప్రతినిధులతో మాట్లాడిన కవిత, వెలుగుమట్లలో పేదలు కష్టపడి కట్టుకున్న ఇళ్లను అధికారులు కర్కశంగా కూల్చివేసిన తీరును తప్పుబట్టారు. భూదాన్ భూములు అంటేనే పేదలకు ఇచ్చేవి అని, కానీ ప్రస్తుత ప్రభుత్వం ఆ భూములను పెద్దలకు కట్టబెట్టేందుకే ఇలాంటి దాడులకు పాల్పడుతోందని ఆరోపించారు.